# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దినపత్రిక

TELUGU DAILY NEWS PAPER

సంపుటి:04 సంచిక: 50 మంగళవారం 31.03.2026 పేజీలు: 08

Published By: Hydarabad - Rangareddy - sangareddy - Medak Nalgonda - warangal - Mahabubnagar - Karimnagar


## ఏ తల్లిదండ్రులు అనాధలుగా మిగిలిపోకూడదు



హైదరాబాద్:తెలంగాణ కెరటం: రాష్ట్రంలో ఏ తల్లిదండ్రులు అనాధలుగా మిగిలి పోకూడదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ''తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారి తనం, పర్యవేక్షణ బిల్లు-2026'' కు రాష్ట్ర శాసనసభ ఆదివారం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారనీ, పిల్లలు మాత్రం రెక్కలొచ్చాక తల్లిదండ్రుల్ని పట్టించుకోవడం లేదని అన్నారు. జీవితపు చరమాంకంలో వృద్ధ తల్లిదండ్రులకు రక్షణ కవచంగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. ''మనిషులు బంధాలు... అనుబంధాలను మర్చిపోయి చివరికి పేగు బంధాలను కూడా విస్మరించారు. భౌతిక సుఖాలు, ఆర్థిక ప్రయోజనాలు, సంపద కోసం పాకులాటల్లో మునిగిపోయారు. సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారు. ఆత్మీయతకు సంబంధించిన అంశంపై చట్టం తీసుకురావడం బాధాకరం. తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సొసైటీ బహిష్కరించాలి. కన్నవారిని చూసుకోలేనివాడు సమాజంలో బతకడానికి వీల్లేదు. తల్లిదండ్రుల పట్ల భక్తి లేని వారికి భయం కలిగించేందుకే ఈ చట్టాన్ని ఎంతో బాధ్యతతో, భావోద్వేగంతో ఆలోచన చేసి తీసుకువస్తున్నాం'' అని సీఎం అన్నారు. చూపు లేని తల్లి దండ్రుల చివరి కోరిక అయిన పుణ్యక్షేత్ర దర్శనానికి కావిడిలో కూర్చోబెట్టుకుని తన భుజాలపై తీసుకెళ్లిన శ్రవణ కుమారుడు నేటి సమాజానికి ఆదర్శమన్నారు. రేమండ్స్ కంపెనీ చైర్మెన్, పద్మభూషణ్ అవార్డు గ్రహిత విజరు పథ్ సింఘానియా తాను సంపాదించిన రూ.1,000 కోట్ల ఆస్తిని కొడుకుకు ధారపోసి, అతను చేసిన ద్రోహంతో అనామికుడిగా తనువు చాలించారని ఆవేదన వ్యక్తం చేశారు. ''పిల్లలకు సర్వస్వం ఇచ్చి తప్పు చేశాను. నేను చేసిన తప్పు ఏ తల్లిదండ్రులు చేయకూడదని ఆయన తన ఆత్మకథ ''ఇన్ కంప్లీట్ లైఫ్''లో చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. శ్రవణ కుమారుడి గాథ అజరామరమైతే... వేల కోట్లు సంపాదించినా కన్న వారి ఆదరణలేక అనామకుడిగా కన్నుమూసిన విజయ్ పథ్ సింఘానియా ఉదంతం ఆధునిక సమాజపు చీకటి కోణాన్ని ఆవిష్కరించింది'' అని సీఎం అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. ప్రజా ప్రతినిధులను కూడా ఈ చట్టం పరిధిలోకి తెచ్చామని పేర్కొన్నారు. కొడుకులతో పాటు ఉద్యోగం చేసే కూతుళ్లకు కూడా ఈ చట్టం వర్తిసుందన్నారు. కుటుంబం అంటే కొడుకైనా, కూతురైనా ఇద్దరూ సమానమేనన్నారు. ఆడబిడ్డలకు తల్లిదండ్రులపై ప్రేమ ఉన్నా... మెట్టినింటి బాధ్యతలతో ఏమీ చేయలేకపోతున్నారనే దృష్టితోనే చట్టాన్ని రూపొందించామని వివరించారు. ఈ చట్టంతో వృద్ధ తల్లిదండ్రులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించేందుకు బలమైన ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. చట్టం తమ ఇంటి మెట్టెక్కకుండానే కన్న వారిని పిల్లలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. వృద్ధుల పోషణ, పర్యవేక్షణ బిల్లు సామాజిక పరివర్తన క్రమంలో మైలురాయని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ అన్నారు. ఈ బిల్లును సభ్యులందరూ ఎకగ్రీవంగా ఆమోదించాలని కోరారు. అనంతరం బిల్లుకు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు మద్దతు తెలపడంతో సభ ఏక గ్రీవంగా ఆమోదించింది.

**పరిహారం పెంచడం సాధ్యం కాదు**

వృద్ధుల పోషణ, పర్యవేక్షణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు కూనంనేని సాంబశివరావు, పాయల్ శంకర్, జాఫర్ హుస్సేన్, ఆదినారాయణ చేసిన సవరణలు, ప్రతిపాదనలపై ఈ సందర్భంగా సీఎం వివరణ ఇచ్చారు. వద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చిందనీ, ఆ చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదన్నారు. కేంద్రం చేసిన చట్టానికి భిన్నంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ఈ కొత్త చట్టం ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని వ్యాఖ్యానించారు. అయితే మన అభిప్రాయాలను, ఆలోచనలను సభ ద్వారా కేంద్రానికి విన్నవిద్దామని సీఎం పేర్కొన్నారు.

# ఆత్మవిశ్వాసమా? అతి విశ్వాసమా!

### కేటీఆర్ వ్యాఖ్యలపై రాజకీయ చర్చ

- మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- కాంగ్రెస్ లీడర్లే ఈ మాట అంటున్నారు
- లీడర్లలో ధీమా.. కేడర్‌లో ఉత్సాహం
- రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ

2



రాజకీయాల్లో ఆత్మవిశ్వాసం ఉండటం నాయకుడికి ఎంతో అవసరం. కానీ అదే ఆత్మవిశ్వాసం అతి విశ్వాసంగా మారి ప్రత్యర్థులను వెక్కిరించే స్థాయికి చేరితే, అది రాజకీయంగా చర్చకు దారి తీస్తుంది.ప్రస్తుతం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఇదే అంశంపై చర్చను రేపుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ప్రతి సభలోనూ ధీమాగా చెబుతున్నారు. పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపడం నాయకుడిగా సహజమే. అయితే, “ఇది నేను చెప్పడం కాదు... కాంగ్రెస్ నాయకులే చెబుతున్నారు” అనే వ్యాఖ్య ఇప్పుడు రాజకీయ విశ్లేషకుల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. **తెలంగాణ కెరటం:**

వట్టినాగులపల్లిలో ఆక్రమిత భూముల ప్రదేశాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ బృందం



# ప్రజాపాలనలో.. భూకబ్జాలు!

### భూమి ఇవ్వకుంటే పాతిపెడతారట

### ఖాళీ భూములే కాదు..నివాస ప్రాంతాలు హాంఫట్

- భూమి సరిహద్దులు మార్చేస్తున్నారు.. నిషేధిత జాబితాలో కోటి ఎకరాలు ఉంచారు
- వట్టినాగులపల్లి భూములపై మంత్రి పొంగులేటి కన్ను
- రాత్రికి రాత్రే నివాసితుల కాంపౌండ్ వాల్ కూల్చివేత
- వట్టినాగులపల్లిలో కేటీఆర్ బృందం పర్యటన
- తమ గోడు వినిపించిన బాధితులు..
- అన్నివిధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చిన రామన్న

2

అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేదల భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. భూమి బౌండరీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ బృందం సోమవారం పర్యటించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కబ్జా బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడి బాధితులు తమకు ఎదురైన చేదు అనుభవాలని వివరించారు.

**తెలంగాణ కెరటం:**



# చిచ్చుపెట్టిన.. రాఘవ!

### మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్

- అవినీతిపై చర్చకు పట్టుపట్టిన బీఆర్ఎస్
- మంత్రిని బర్తరఫ్ చేయాలని నినాదాలు
- స్పీకర్ పొడియం వద్ద నిరసన
- బలవంతంగా లాక్కెళ్లిన మార్షల్స్

2



# జీవో నెంబర్ 317ను.. రద్దు చేయండి



- రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ
- ఆ జీవోతో వేలాదిమంది ఉద్యోగులకు ఇబ్బందులు
- స్థానిక నిబంధనల్లో సమూల మార్పులు చేయాలి
- ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వాలి
- ముఖ్యమంత్రి దృష్టికి సమస్య తీసుకెళ్లిన జాగృతి

3

## ఇబ్రహీంపట్నం వాసి శ్రీపాద లింబాద్రికి జాతీయ ఉగాది పురస్కారం

2

తెలంగాణ కెరటం
తెలుగు దిన పత్రిక
మంగళవారం 31.03.2026



# చిచ్చుపెట్టిన.. రాఘవ!

## మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్

- అవినీతిపై చర్చకు పట్టుపట్టిన బీఆర్ఎస్
- మంత్రిని బర్తరఫ్ చేయాలని నినాదాలు
- స్పీకర్ పోడియం వద్ద నిరసన
- బలవంతంగా లాక్కెల్లిన మార్షల్స్

**తెలంగాణ కెరటం:** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసన మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులను కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఒక్క రోజు సమావేశాలకు హాజరుకాకుండా బహిష్కరిస్తున్నట్లుగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ అవినీతి, అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వారిని నిన్న సస్పెండ్ చేసింది. అసెంబ్లీ సెషన్ ముగిసేవరకూ సమావేశాలకు హాజరుకాకుండా బహిష్కరించింది. దీంతో పొంగులేటి కంపెనీ అవినీతిపై సోమవారం మండలిలో బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. పొంగులేటిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో స్పష్టమైన సమాధానం చెప్పలేని ప్రభుత్వం ఏకంగా మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇలా మండలి సభ్యులపై సస్పెన్షన్ వేటు పడటం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా, సస్పెన్షన్‌కు నిరసగా బీఆర్ఎస్ మండలి సభ్యులు చైర్మన్ పోడియం వద్ద నిరసన తెలిపారు. ఈ క్రమంలో మండలి సభ్యులను మార్షల్స్ బలవంతంగా లాక్కెళ్లారు.

### మండలి గేటు వద్ద నిరసనలు

కాగా, అంతకుముందు మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్' శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ స్టోన్ క్రషర్‌ను నడుపుతోందని.. దీనిపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు శాసనమండలి భవనం వద్ద ఆందోళనకు దిగారు. మంత్రి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించడంతో మండలి వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మంత్రి పొంగులేటి రాజీనామా చేయాలి, అక్రమాలకు బాధ్యత వహించాలి', 'ప్రజాస్వామ్యాన్ని కాపాడాలిస అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మంత్రిపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆయన ఆ పదవిలో కొనసాగే నైతిక అర్హత కోల్పోయారని ఎమ్మెల్సీలు మండిపడ్డారు. కాగా, సభ్యులు ప్లకార్డులతో నిరసన తెలపడాన్ని మార్షల్స్ అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం మీడియాతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మాట్లాడుతూ.. ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వస్తున్న ఆరోపణల విషయంలో ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. ఆరోపణలకు నైతిక బాధ్యత వహించి మంత్రి రాజీనామా చేసే వరకు పోరాటం ఆగదని... సభ లోపల, బయట నిరసనను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



# ఆత్మవిశ్వాసమా? అతి విశ్వాసమా!



కేటీఆర్ వ్యాఖ్యలపై రాజకీయ చర్చ

- మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- కాంగ్రెస్ లీడర్లే ఈ మాట అంటున్నారు
- లీడర్లలో ధీమా.. కేడర్‌లో ఉత్సాహం
- రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ

రాజకీయాల్లో ఆత్మవిశ్వాసం ఉండటం నాయకుడికి ఎంతో అవసరం. కానీ అదే ఆత్మవిశ్వాసం అతి విశ్వాసంగా మారి ప్రత్యర్థులను వెక్కిరించే స్థాయికి చేరితే, అది రాజకీయంగా చర్చకు దారి తీస్తుంది. ప్రస్తుతం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఇదే అంశంపై చర్చను రేపుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ప్రతి సభలోనూ ధీమాగా చెబుతున్నారు. పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపడం నాయకుడిగా సహజమే. అయితే, "ఇది నేను చెప్పడం కాదు... కాంగ్రెస్ నాయకులే చెబుతున్నారు" అనే వ్యాఖ్య ఇప్పుడు రాజకీయ విశ్లేషకుల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

**తెలంగాణ కెరటం:**

### కాంగ్రెస్ నేతలే చెబుతున్నారు...

కేటీఆర్ మాటలప్రకారం.. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే తమ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలవదని భావిస్తున్నారట. తెల్లారి లేవగానే ఫోన్ చేసి "వచ్చేది మీరే" అని చెప్పినట్లు ఆయన సూచనలు చేయడం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. విన డానికి ఆసక్తికరంగా ఉన్నా, వాస్తవ రాజకీయాల్లో ఇది ఎంతవరకు నిజమో అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సాధారణంగా రాజకీయాల్లో ప్రత్యర్థి పార్టీ నాయకుల మాటలను నమ్మడం అరుదు. వారు చెప్పే మాటల్లో వ్యూహం, వ్యంగ్యం లేదా రాజకీయ లెక్కలు ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అలాంటి సందర్భాల్లో వారి వ్యాఖ్యలను ఆధారంగా తీసుకుని భవిష్యత్తును నిర్ణయించుకోవడం కొందరికి రిస్క్‌గా కనిపిస్తోంది.

### గ్రౌండ్ రియాలిటీ ముఖ్యం..

ఇటీవల అసెంబ్లీలో ప్రభుత్వం తరఫున బీఆర్ఎస్ నాయకులపై వివిధ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పిస్తుండగా, కేటీఆర్ మాత్రం కాంగ్రెస్ నాయకుల మాటలను ఉదాహరణగా చూపిస్తూ "వాళ్లకే భయం పట్టుకుంది" అని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ప్రజల్లో పార్టీపై ఉన్న అభిప్రాయం, గ్రౌండ్ స్థాయి పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాలపై స్పందన వంటి అంశాలే అసలు సూచికలు. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను ఆధారంగా తీసుకుని ముందస్తు విజయోత్సాహం వ్యక్తం చేయడం కంటే, ప్రజల విశ్వాసం గెలుచుకోవడం ముఖ్యం అనే అభిప్రాయం వినిపిస్తోంది.

### కలలు కనడం సరే.. జాగ్రత్త అవసరం

రాజకీయాల్లో విజయం సాధించాలనే ఆశ కలగడం సహజం. కానీ ఆ ఆశను వాస్తవ పరిస్థితులతో సమన్వయం చేయడం నాయకత్వానికి కీలకం. ప్రత్యర్థుల మాటలను ఆధారంగా తీసుకుని భవిష్యత్తును ఖాయం చేసుకోవడం కొన్నిసార్లు రాజకీయంగా ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. చివరికి ఇది ఆత్మవిశ్వాసమా లేక అతివశ్వాసమా అన్నది కాలమే నిర్ణయించనుంది. ప్రస్తుతం మాత్రం కేటీఆర్ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది

# ఇబ్రహీంపట్నం వాసి శ్రీపాద లింబాద్రికి జాతీయ ఉగాది పురస్కారం




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 30 : తెలుగు వెలుగు సాహితీ వేదిక, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్తంగా ఆధ్వర్యంలో కరీంనగర్ ఫిలిం భవన్ లో తెలుగు వెలుగు జాతీయ ఉగాది సాంస్కృతిక ఉత్సవాలు 2026 అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యాప్తంగా వివిధ రంగంలో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖులకు పురస్కారాలు అందజేశారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన శ్రీపాద లింబాద్రికి ఉగాది జాతీయ నంది అవార్డు వరించింది. ప్రపంచ పఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత విశ్వ కళా విరాట్ డాక్టర్ శాంతి వంగల కృష్ణ ఆచార్యులు, ప్రముఖ హాస్య నటుడు నంద, సహజ నటి గుంటుక రాధిక, జాతీయ యువజన అవార్డు గ్రహీత కిరణ్ కుమార్, తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ చేతుల మీదుగా శ్రీపాద లింబాద్రి అందుకున్నారు.

అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేదల భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. భూమి బౌండలీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ బృందం సోమవారం పర్యటించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కబ్జా బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడి బాధితులు తమకు ఎదురైన చేదు అనుభవాలని వివరించారు. దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా తెలిపారు. 1968 నుంచి భూములను సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి రోడ్డుకు స్థలం ఇవ్వాలని అడిగారని చెప్పారు. అందుకు నిరాకరించడంతో కొన్ని రోజుల తర్వాత శ్రీనివాస్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా మా భూమి సర్వే చేయించాడని అన్నారు. సర్వే నోటీసులను హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొన్నారు. మా మనుషులపై దాడులు చేసి గూండాలు బెదిరించారని తెలిపారు. హైకోర్టుకు వెళ్తే పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆదేశించిందని తెలిపారు. తమకు రక్షణ కల్పించిన పోలీస్ అధికారికి క్షణాలలో బదిలీ చేశారని కెటిఆర్ ముందు ఆయన వాపోయారు. దీనిపై స్పందించిన కెటిఆర్ భూ కబ్జాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాడుతుందని బాధితులకు భరోసానిచ్చారు. వట్టనాగులపల్లిలో సతీశ్ షా కుటుంబం 60 ఏళ్లుగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని పేర్కొన్నారు. స్థలం ఇచ్చే ఉద్దేశం లేదని షా కుటుంబం తెలిపిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో మీ ల్యాండ్ పోయిందని బెదిరింపులకు గురి చేశారని చెప్పారు. ఓ అక్రమార్కుని అడ్డం పెట్టుకుని 27 ఎకరాల భూమిని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జేసీబీలతో వచ్చి గోశాలను కూల్చేశారని.. కాంపౌండ్ వాల్ కూలగొట్టారని అన్నారు. సతీశ్ షాను ఇక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించారని తెలిపారు. అజీబుల్లా ఖాన్ అనే సిన్సియర్ అధికారి వీరికి రక్షణ కల్పించారని పేర్కొన్నారు. తెల్లారే ఆ నిజాయితీ పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పారు. **తెలంగాణ కెరటం:**





# ప్రజాపాలనలో భూ కబ్జాలు!

## భూమి ఇవ్వకుంటే పాతిపెడతారట

- ఖాళీ భూములే కాదు.. నివాస ప్రాంతాలు హాంఫట్
- భూమి సరిహద్దులు మార్చేస్తున్నారు
- నిషేధిత జాబితాలో కోటి ఎకరాలు ఉంచారు
- వట్టినాగులపల్లి భూములపై మంత్రి పొంగులేటి కన్ను
- రాత్రికి రాత్రే నివాసితుల కాంపౌండ్ వాల్ కూల్చివేత
- వట్టినాగులపల్లిలో కేటీఆర్ బృందం పర్యటన
- తమ గోడు వినిపించిన బాధితులు
- అన్ని విధాల అండగా ఉంటామన్నా రామన్న



### ఇక్కడ బాధితులెందరో..

సతీశ్ షా వంటి ఎందరో బాధితులు ఇంకా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. నేనే రాజు.. నేనే మంత్రి.. మా రాజ్యం ఇష్టమొచ్చినట్లు చేస్తామనేలా ధిక్కార ధోరణితో రాష్ట్రంలో గూండాగిరి రాజ్యం కొనసాగుతుందని మండిపడ్డారు. పొంగులేటి అక్రమాలపై సభాసంఘం వేయమని కోరుతున్నామని అన్నారు. వందల క్రషర్లు కొనసాగుతున్నాయని, సభా సంఘం వేయాలని కోరుతున్నామని తెలిపారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో చేర్చడంపై గవర్నర్ వద్దకు వెళ్తామని స్పష్టం చేశారు. అవసరమైతే కోర్టుకు వెళ్తామని.. న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. తమకు కూడా పోలీసు అధికారి గతి పడుతుందేమోనని పోలీసులు భయపడుతున్నారని కేటీఆర్ తెలిపారు. పోలీసులు ప్రజల వైపు నిలబడాలి.. అక్రమాలకు అండగా నిలబడవద్దని కోరారు. నిజాం కాలం నుంచి ఉన్న భూములను నిషేధిత జాబితాలో పెట్టారని పలువురు బాధపడుతున్నారని తెలిపారు. తమ పేర్లు బయటపెట్టవద్దని వారు కోరుతున్నారని పేర్కొన్నారు. పొంగులేటి బాధితుల పేర్లు బయటపెట్టకుండా.. బీఆర్ఎస్ లీగల్ సెల్ ద్వారా న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. కోటి ఎకరాల భూమి అక్రమంగా గుంజుకోవాలనే యత్నాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీబీసీఐడీ ఎంక్వైరీ వేసి పొంగులేటిని కాపాడాలని చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. మంత్రి రాజీనామా చేస్తేనే సీబీసీఐడీ నిష్పక్షపాతంగా పనిచేస్తుందని చెప్పారు. భూకుంభకోణాలు, మైనింగ్ కుంభకోణాలను బయటపెడతామని హెచ్చరించారు. గవర్నర్ వద్దకు వెళ్లి జరుగుతున్న అక్రమాలను వివరిస్తామని తెలిపారు.

### కీలక నేతలతో కేటీఆర్ భేటీ

నార్సింగి సర్కిల్ పరిధిలోని పుప్పాలగూడలో ఉన్న జయభేరి టెంపుల్ ట్రీ విల్లాలో ఉన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏర్పాటు చేసిన ఈ 'బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ కు బీఆర్ఎస్ కీలక నేతలు వెళ్లారు. నేతలు హరీష్ రావు, జగదీశ్ రెడ్డి, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు కృష్ణారావు, పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి తదితరులు వెళ్లినవారిలో ఉన్నారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాలు, అసెంబ్లీ, మండలిలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వస్తున్న ఆరోపణలు, సభలో ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎలా తిప్పికొట్టాలనే అంశంపై నేతలు ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో పార్టీ శ్రేణులను ఎలా సమన్వయం చేయాలనే దానిపై కేటీఆర్ దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.

తెలంగాణ కెరటం
తెలుగు దిన పత్రిక
మంగళవారం 30.03.2026

# జీవో నెంబర్ 317ను.. రద్దు చేయండి

## రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ

- ఆ జీవోతో వేలాదిమంది ఉద్యోగులకు ఇబ్బందులు
- స్థానిక నిబంధనల్లో సమూల మార్పులు చేయాలి
- ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వాలి
- ముఖ్యమంత్రి దృష్టికి సమస్య తీసుకెళ్లిన జాగృతి



**తెలంగాణ కెరటం:** జీవో నం.317 బాధితులకు వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ రాశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 డిసెంబర్ 6న జారీ చేసిన జీవో నం.317 వల్ల వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. జీవో 317ను వెంటనే రద్దు చేసి ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ అంశంపై అప్పటి సీఎం కేసీఆర్ లేఖ రాసిన విషయాన్ని కవిత గుర్తు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ.. జీవో 317ను సమీక్షించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ విషయాన్ని కాంగ్రెస్ స్పష్టంగా పొందుపరిచినట్లు కవిత పేర్కొన్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు గతంలో ఈ బాధితులకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన విషయాన్ని కవిత లేఖలో గుర్తు చేశారు. జీవో 317 వల్ల ఉద్యోగులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే వన్ టైం రిలీఫ్ కింద ఉద్యోగులు, ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా స్వస్థలాలకు బదిలీ చేయాలని కోరారు. స్థానికతను గుర్తించే నిబంధనల్లో సమూల మార్పులు చేసి.. ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇవ్వాలని కవిత లేఖలో పేర్కొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 3890 కేసుల పరిష్కారం

### ప్రజలకు త్వరిత న్యాయం అందించడమే లక్ష్యం : జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్



తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 30 . సూర్యాపేట జిల్లా ఈ నెల 28-03-2026 న జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కేసులను వేగవంతంగా పరిష్కరించడంలో పోలీస్ శాఖ, న్యాయ విభాగం మరియు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో విశేష ఫలితాలు సాధించబడినవి. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ లోక్ అదాలత్ నిర్వహించబడిందని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 3890 కేసులు పరిష్కరించబడినవి. ఇందులో ఎం.వి యాక్ట్ డి డి కేసులు : 1845, ఈ పెట్టి కేసులు 1463 ఐపిసి కేసులు 498, ఎస్ఎల్ఎల్ కేసులు 84 పరిష్కరించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్ వంటి కార్యక్రమాలు ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న కేసులను పరస్పర అవగాహనతో, చట్టబద్ధంగా పరిష్కరించడం ద్వారా ప్రజల సమయం మరియు ఖర్చు కూడా ఆదా అవుతుందని అన్నారు. అదేవిధంగా, ప్రజలు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందగలరని, భవిష్యత్తులో నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాలు కూడా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు మరియు సంబంధిత శాఖల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో కేసుల పరిష్కారం సాధ్యమైందని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఏప్రిల్ 3న భారీ హిందూ సమ్మేళనం


### కరపత్రాలను పంపిణీ చేసిన కార్యకర్తలు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 30): హిందూ సమాజమంతా ఏకతాటిపై రావాలని లక్ష్యంతో ఏప్రిల్ 3న (శుక్రవారం) నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో భారీ హిందూ సమ్మేళనం నిర్వహించనున్నారు. స్థానిక చంద్రారెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుందని, ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, కోరుతూ అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీలో హిందూ సమ్మేళన కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారుకోరారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 30 మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ అన్ని విభాగాల జిల్లా అధికారులు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి లతో అదేవిధంగా మండల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకొని వారి యొక్క వినతులను సవివరంగా విని సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లను, ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి తక్షణమే క్లియర్ చేయాలని, కార్యాలయాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు జవాబుదారీ తనంగా ఉంటూ సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పిల్లలతో కలిసి బ్రేక్ ఫాస్ట్ ,భోజనం, డిన్నర్ చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం కు చెందిన గుండ్ల ఉపేందర్ తాను ఎన్నో ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న భూమి వేరొకరి పేరు మీద పట్టా మార్పు జరిగిందని అట్టి భూమి తిరిగి తన పేరు మేరు మీద మార్పు చేసి పట్టా పాసు పుస్తకము ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. గంగారం మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులు స్తానికంగా ఉన్న ఫర్టిలైజర్ దుకాణ యజమానులు ఎరువులను ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని, అదేవిధంగా తమ గ్రామానికి కేటాయించిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని వేరే గ్రామానికి తరలించారని తమపై అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్నారని, మొక్క జొన్న తక్కువ ధరకు కొనుగోలు చేసి చెల్లిస్తున్నారని అట్టి ఫర్టిలైజర్ యజమానులపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. గార్ల మండలం బాలాజీ తండ కు చెందిన సరోజ తనకు గతంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చినట్లు రికార్డులో చూపిస్తుందని కానీ ఇప్పటివరకు తనకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ కాలేదని రికార్డులను పరిశీలించి తనకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా న్యాయం చేయాలని కోరారు. సీరోలు మండలం సీత్లా తండ గ్రామ పంచాయతీ అందనాల వీడు కు చెందిన అంగోతు లచ్చు తనకున్న 2.20 ఎకరాలకు 2024 సంవత్సరము నుండి ఇప్పటివరకు తన ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ అవట్లేవని పరిశీలించి తనకు రైతు భరోసా డబ్బులు ఇప్పించగలరని కోరారు ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లో వచ్చిన (168) దరఖాస్తులను సంబందిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పాల్గొన్నారు.

## గడి బురుజుల స్థలాల రక్షణకు ఉద్యమాలే శరణ్యం..!





తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 30 : చారిత్రాత్మక కోరుట్ల గడి బురుజుల స్థలాల పరిరక్షణకు ఉద్యమాలే శరణ్యమని కోరుట్ల అఖిలపక్ష, ప్రజాసంఘాలు ఐక్యవేదిక నేతలు తీర్మానించారు. సోమవారం స్థానిక గంగంపేట ముదిరాజ్ సంఘ భవనంలో అఖిలపక్ష, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు సమావేశమయ్యారు. ముందుగా గడి బురుజుల కాలం నుండి అక్కడే పూజలు అందుకుంటున్న మైసమ్మ తల్లికి నాయకులు ప్రత్యేక పూజలు చేసి, అనంతరం సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చారిత్రాత్మక కట్టడాల గడి బురుజుల స్థలాలను అమ్ముకోవాలని చూస్తున్న రియల్టర్లు, వారికి సహకరిస్తున్న కొందరు రాజకీయ పార్టీల నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. పలువురు నాయకులు, పట్టణ ప్రముఖులు మాట్లాడుతూ.. గడి బురుజులు, కోనేరు చాళక్యుల కాలం నాటి సంపద అని, శిథిలావస్థకు చేరిన బురుజులు, కోనేరు వాటి స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కోరుట్ల ప్రజలపై వుందని అన్నారు. ఆనాటి కాలంలో పర్యవేక్షకులుగా వున్న భూస్వాములు నేడు బురుజులకు సంబంధించిన గ్రామకంఠ, ఆబాది స్థలాలకు తాము పట్టాదారులమని అమ్మకాలు చేస్తున్న వారి మాటలను ప్రజలు, పాలకులు నమ్మవద్దని అన్నారు. ఇంతకాలంగా గడి బురుజుల స్థలాలకు పర్మిషన్లు లేకుండా నిషేధం విధించిన ప్రభుత్వం, పురావస్తు శాఖ ఇప్పుడు కొందరు బడా నాయకుల అండతో రియల్టర్లు ఈ తతంగం చేస్తున్నారని ఆరోపించారు. విజయదశమి పండుగ సందర్భంగా పట్టణ ప్రజలు ప్రత్యేకంగా మహిశసూర వధ కార్యక్రమాన్ని గడి స్థలాలలో ఎంతో కోలాహలంగా జరుపుకుంటారని తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు, నాయకులు కండ్లు తెరిచి, ఈ స్థలాలలో కూరగాయల మార్కెట్, ఆహ్లాదకరమైన పార్క్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. గడి బురుజుల స్థలాలలో ఇచ్చిన విఎల్టీ నంబర్లను రద్దు చేయాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద అఖిలపక్ష, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ధర్నాకు దిగారు. లక్షలాది రూపాయల లంచాలతో గడి స్థలాలలో విఎల్టీ నంబర్లు వేసిన అధికారులను సస్పెండ్ చేయాలని, విఎల్టీలను వేంటనే రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, డా. పేట భాస్కర్, ఎండి ముజాహిద్, తుమ్మలపల్లి శ్రీనివాస్, చింత భూమేశ్వర్, ప్రముఖ న్యాయవాది బోయిని సత్యం, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ కనస్తూరి లక్ష్మీనారాయణ, సిపిఐ నేత సుతారి రాములు, సిపిఎం పట్టణ అధ్యక్షుడు కుంచెం శంకర్, బిఆర్ఎస్ నాయకులు భూపెల్లి నాగేశ్వరరావు, కృష్ణంరాజు, ఎన్ఎచ్ఎఫ్ అధ్యక్షుడు షాహేద్ మహ్మద్ షేక్, టిడిపి నాయకులు పోతని సత్యం, వివిధ సంఘాల నాయకులు ముజబీర్ రెహమాన్, ఉప్పుగండ్ల అశోక్, పిట్టల రాజం, బెక్కెం అశోక్, రాజు, మ్యాకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటమున్సిపాలిటీ బడ్జెక్ట్ రూ 107.30 లక్షలు

### అభివృద్ధికి అందరూసహకరించాలి  మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి



తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 30 .సూర్యాపేట మున్సిపాలిటీ నూతన పాలక మండలి ఎన్నిక అయ్యిన తదుపరి మొదటి సమావేశం 2025-26 ఆర్థిక సంవత్సరం సవరణ మరియు 2026-27 సంవత్సరం ముసాయిదా బడ్జెక్ట్ సమావేశాన్ని పట్టణంలోని రవి మహల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ప్రెవేశ పెట్టినరూ 107.32 లక్షల బడ్జెక్ట్ ను ఆమోదం తెలిపారు, ఈ సందర్భంగాముున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి మాట్లాడుతూ పురపాలక సంఘము సూర్యాపేట నకు 2026-27 సంవత్సరానికి ఇంటి పన్నులద్వారా రూ 1775 లక్షలు, స్టాంపు డ్యూటీ ద్వారా రూ 600 లక్షలు ఆదాయము నాన్ -ట్యాక్స్ ల ద్వారా అద్దెల ద్వారా రూ 204.50 లక్షలు, పరిశుద్ధ్య విభాగం ద్వారా రూ 111.50 లక్షలు పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా రూ 1568.50 లక్షలు, ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ 330.50 లక్షలు, డిపాజిట్ లు, రుణాల రూపంలో రూ 110 కోట్లు, నాన్ ప్లాంట్ నిధులు రూ 620 లక్షలు, ప్లాన్ నిధులు రూ 5170 లక్షలు, ఇతర నిధులు రూ 240 లక్షలు. మొత్తం కలిపి రూ 10730 లక్షల అంచనా బడ్జెక్ట్ ను రూపొందించుట జరిగింది అన్నారు,అదే విధంగా వొచ్చిన ఆదాయం లో సిబ్బంది వేతనాలకు రూ 1420 లక్షలు, పరిశుద్ధ్య నిర్వహణకు రూ 522 లక్షలు, విద్యుత్ ఛార్జిలకు రూ 344 లక్షలు, రుణాలు చెల్లింపులకురూ 406 లక్షలు, గ్రీన్ బడ్జెక్ట్ కు రూ 459 లక్షలు, ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ కు రూ 445 లక్షలు, సాధారణ పరిపాలన కు రూ 219.20 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం ఖర్చుకు రూ 7.50 లక్షలు, 1/3 బ్యాలెన్స్ బడ్జెట్ వేయం కు రూ 255.77 లక్షలు ప్రజా సౌకర్యల ఖర్చు కు రూ 65.73 లక్షలు,అభివృద్ధి పనులకు రూ 445.80 లక్షలు, డిపాజిట్లు, రుణాలు చెల్లింపుకు రూ 110 లక్షలు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం నుండి రాబోవు నాన్ ప్లాన్ గ్రాంట్ క్రింద అభివృద్ధి పనులకు రూ 620 లక్షలు, ప్లాన్ గ్రాంట్ క్రింద పనులకు రూ 2460 లక్షలు, ఇతర నిధుల క్రింద అభివృద్ధి పనులకు రూ 2950 లక్షలు మొత్తం రూ 10730 లక్షలు కేటాయించూట జరిగింది అన్నారు, మున్సిపాలిటీ కి వొచ్చే ప్రధాన ఆదాయం మొత్తం కూడ సిబ్బంది జీతభత్యాలు, కరెంట్ బిల్లుల చెల్లింపులు, పరిశుద్ధ్య,నీటి సరఫరా, పండుగలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ కు ఖర్చు అవుచున్నాయి అని అన్నారు,పట్టణభివృద్ధికి ఆదాయ సమకూర్చొకొని అభివృద్ధి చేసుకొనుటకు ప్రజలు, ప్రజా ప్రతి నిధులు, మున్సిపాల్ పాలక మండలి సభ్యులు సహకరించాలి అన్నారు, అనంతరం మున్సిపల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు, ఇట్టి సమావేశంలో కౌన్సిలర్ లు తమ వార్డు సమస్యలను ఛైర్పర్సన్ మరియు కమీషనర్ ద్రుష్టి కి తీసుకొని వొచ్చారు, ఈ కార్యక్రమంమలు మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ యం. డి. షఫీ ఉల్లా, మున్సిపల్ కమిషనర్ సి. ఎచ్. హన్మంత రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థులను చితకబాదిన ఉద్యోగి సస్పెండ్

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 30 : జగిత్యాల ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహంలో సోమవారం వసతి గృహ విద్యార్థులను చితకబాదిన సంఘటనలో హాస్టల్ ఉద్యోగి జి.శ్రీనివాస్ (కామాటి) ను ఉన్నతాధికారుల విచారణ అనంతరం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల నిరాహార దీక్ష




తెలంగాణ కెరటం మార్చి 30 జిన్నారం మున్సిపాలిటీ పటాన్చెరువు ప్రతినిధి సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ లో సోమవారం మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేశారు దాదాపు 6 నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని ఇలాగైతే మా కుటుంబం ఎలా పోషించబడతాదని జీవో ప్రకారం ప్రతి కార్మికునికి 15 వేల 600 వేతనాలు చెల్లించాలని మున్సిపల్ కార్మికులకు యూనిఫాం సభ్యులు నూనె బెల్లం ఇతర చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు కృష్ణ నరసింహ బిక్షపతి మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

## అన్నారం కేసీఆర్ కాలనీలో బోరు ఏర్పాటు పనులకు శంకుస్థాపన



తెలంగాణ కెరటం మార్చి 30 గుమ్మడిదల మున్సిపాలిటీ పటాన్చెరువు ప్రతినిధి సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం 5వ వార్డు కేసీఆర్ కాలనీలో నీటి బోరు ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. వార్డు కౌన్సిలర్ మేడిపల్లి మురళి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ కమిషనర్ దశరథ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి వార్డు కౌన్సిలర్లు కిషన్ సంజీవ రెడ్డి రాజశేఖర్ చక్రపాణి కుమార్ గౌడ్ గ విజయలక్ష్మి జైపాల్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే నాయకులు హుస్సేన్ శేఖర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మహేష్ ఆంజనేయులు యాదవ్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొన్న ఐలాపూర్ మాణిక్ యాదవ్



తెలంగాణ కెరటం 30 అమీన్ పూర్ మున్సిపాలిటీ పటాన్చెరువు ప్రతినిధి పటాన్‌చెరు నియోజకవర్గం బీరంగూడ పరిధిలో 'టీం పందు ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగింది. ఈ క్రీడా వేడుకకు పటాన్‌చెరు ఇన్‌చార్జ్ ఆధర్ష్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు పృథ్వీరాజ్ సుల్తాన్‌పూర్ కట్కం శివ గారు పాల్గొని క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం టోలిచౌకిలో నిర్వహించిన ధనుశ్రీ చంద్రకాంత్ నిశ్చితార్థ వేడుకలో పాలుగోన్న ఐలాపూర్ మాణిక్ యాదవ్ హాజరయ్యారు. వేడుకలో వధూవరులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీస్సులు అందజేశారు. సామాజిక కార్యక్రమాల్లోనే కాకుండా, శుభకార్యాల్లోనూ పాల్గొంటూ ప్రజలకు మరియు కార్యకర్తలకు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ఎల్లప్పుడూ అండగా ఉంటున్నారు.

## అంత్యక్రియల కోసం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేసిన అబ్బోళ్ల నాగేష్...



(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి /మార్చి 30: మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్ కేసర్ సర్కిల్ పరిధిలోని ఎదులాబాద్ 7వ డివిజన్‌కు చెందిన కూరం బుచ్చమ్మ మృతి పట్ల స్థానికంగా విషాద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అబ్బోళ్ల నాగేష్ మృతిరాలు ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిర్వహణకు తన వంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఆయన సేవలను అభినందిస్తూ, అవసర సమయంలో సహాయం చేయడం మంచి విషయమని ప్రశంసించారు. మృతురాలి కుటుంబ సభ్యులు నాగేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అబ్బోళ్ల నాగేష్ తో పాటు మాజీ ఎంపిటిసి మంకం రవి, ఆర్ కె బోర్వెల్ అధినేత ఎర్రోళ్ల వెంకటేష్,కూరం అశోక్ తదితరులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, మార్చి 30 (తెలంగాణ కెరటం): ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన పి. నాగుల్ మీరా తమ గ్రామంలో వారం రోజులుగా పిచ్చి కుక్కలు తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, ఇట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ/ ఎంపిఓ లకు రాస్తూ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం శివారు లాల్లతండ నివాసులు, గ్రామంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతూ, అమ్మకాలు చేస్తున్నారని, ఈ భూమిని కాపాడి ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ, తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం కార్పొరేషన్ శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ 13 కు చెందిన ప్రజలు తమకు సీసీ రోడ్డుతో పాటు సైడ్ డ్రైనేజీ, మిషన్ భగీరథ పైప్ లైన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఢాడి లంబాడి హక్కుల సాధన సమితి కార్యదర్శి డీ. శేఖర్ నాయక్ ఖమ్మం గ్రామీణ ప్రాంతంలో మున్నేరు నది సమీపంలో ఉన్న ఢాడి లంబాడ సమాజానికి చెందిన పూర్వీకుల సమాధి స్థలాన్ని రక్షించుటకు ప్రతిపాదిత రిటైనింగ్ వాల్ కు అనుబంధంగా ఉన్న సర్వీస్ రోడ్డు, డ్రైనేజ్ కాలువ నమూనా డిజైన్ మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓ కు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం బుర్హాన్ పురంకు చెందిన పి. కృష్ణమూర్తి తనకు పక్షవాతం వచ్చి పది సంవత్సరాలు అవుతుందని దివ్యాంగుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నానని ఇప్పటివరకు మంజూరు కాలేదని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తల అక్రమ అరెస్టులకు నిరసనగా రాస్తారోకో మద్దతు తెలిపిన మాజీ డోర్నకల్ఎమ్మెల్యే రెడ్యానాయక్




తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 30 గత ఎన్నికల్లో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కనీస వేతనం 18000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేసి రాష్ట్ర నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అ ప్రజాస్వామ్యమని, ప్రభుత్వ దమన కాండను ఖండిస్తూ ఆశా కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలతో నిరసనగా సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ కి నిరసన తెలిపారు. ఎర్రని ఎండ నీ లెక్కచేయకుండా జాతీయ రహదారి పై గంటపాటు సంభింపజేసి ప్రభుత్వంకు కనువిప్పు కలగాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తున్న పోరాటానికి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సంఘీభావాన్ని తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. గత ఎన్నికల ముందు ఆశా కార్యకర్తలకు మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం వారి హక్కులను తొక్కుతోందని ఆరోపించారు. వారికి కనీస వేతనం 18000 ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా కార్యకర్తల యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు వంగూరు ఉపేంద్ర, మండల అధ్యక్షురాలు ఆసియా, ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకురాలు సుల్తాన్, ధనమ్మ లలిత, పార్వతమ్మ, సునీత, శైలజ, కైక, పద్మ, వరలక్ష్మి ,బుజ్జి, జమున, విజయలక్ష్మి, రమ, శ్రీలత, ఇంద్ర పార్వతి, రాహేల, గణిత, జ్యోతి, శోభ, వెంకటరమణ, రమాదేవి, అనురాధ, పద్మ, స్వరూప, నాగమణి, అరుణ,, అనిత, మాధవి, తదితరులు ఉన్నారు.

## మరిపెడ లో బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకా ( హెచ్ పి వి ) కార్యక్రమం



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 30 మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 14-15 ఏళ్ల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకా ( హెచ్ పి వి ) కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మరిపెడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఈ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించి, 13 ఏళ్లు దాటిన మండలంలోని బాలికలందరూ ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిపెడ పీహెచ్‌సీలో గర్భాశయ క్యాన్సర్ నివారణ ( హెచ్ పి వి ) టీకా పంపిణీ ప్రారంభం మహిళల్లో ప్రాణాంతకమైన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను అరికట్టే లక్ష్యంతో మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 నుండి 15 ఏళ్ల బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ ( హెచ్ పి వి ) టీకా పంపిణీని డాక్టర్ గుగులోతు రవి ప్రారంభించారు. ఑ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖరీదు చేసే ఈ టీకాను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. ఌ వయస్సు: 13 ఏళ్లు పూర్తయి 15 ఏళ్ల లోపు ఉన్న బాలికలందరూ ఈ టీకా తీసుకోవడానికి అర్హులు. ఌ ప్రయోజనం: భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఈ వ్యాక్సిన్ 90% వరకు రక్షణ కల్పిస్తుంది. మండలంలోని తల్లిదండ్రులు తమ ఆడపిల్లలకు ఈ టీకా వేయించి వారి ఆరోగ్యానికి రక్షణ కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ పూజిత, పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ, హెల్త్ సూపర్వైజర్లు ఆచార్యులు, లక్ష్మికుమారి, ఏ ఎన్ ఎం లు సరళ, శ్రీదేవి, స్టాఫ్ నర్స్ పద్మ ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. మరిపెడ మండలం లోని అర్హులైన బాలికలు తమ సమీపంలోని ఆరోగ్య కేంద్రాలు, పీహెచ్‌సీకి వచ్చి టీకా వేయించుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులు సూచించారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయాలి ప్రజావాణి కార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యుల కలెక్టర్ వినతి



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మార్చి 30): పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు వి.రాజశేఖర్ శర్మ,వెంకటయ్య లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్ నిధులు విడుదల చేయక పోవడం వల్ల విద్యార్థుల చదువులకు ఆటంకాలు కలుగుతున్నాయని,విద్యార్థుల చదువుల కోసం,సర్టిఫికేట్స్ కోసం కళాశాల యాజమాన్యాల దగ్గరికి వెళితే ఫీజులు కడితే తప్ప సర్టిఫికెట్స్ ఇవ్వలేము అంటున్న పరిస్థితి ఉన్నదని,ప్రభుత్వం ఏర్పడి నెలలు గడిచినా..విద్యార్థులకు ఇవ్వాల్సిన కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పటికీ ఎలాంటి ప్రకటన చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పక్క కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వం విడుదల చేయకపోతే క్లాసులు నడపకుండా తరగతుల బహిష్కరిస్తున్న దుస్థితి నెలకొన్నదని తెలియజేశారు. ఫీజు బకాయిలు విడుదల ఆలస్యం వల్ల,ఒక పక్క తల్లి దండ్రులు ఫీజులు కట్టలేక,ప్రభుత్వం స్కాలర్ షిప్స్ విడుదల చేయక, విద్యార్థుల చదువులను మధ్యలోనే ఆపివేస్తు పార్ట్ టైమ్ జాబులు చేసుకుంటున్నారని,ప్రభుత్వఇప్పటికైనా స్పందించి వెంటనే ఫీజు బకాయిల కోసం నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఆరో తరగతి విద్యార్థులకు ఆర్టీసీ ఉద్యోగమా.....ఉద్యోగం వచ్చిందని రేషన్ కట్




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 30): రేషన్ కార్డుల ఎరువేతలో భాగంగా అధికారులు అత్యుత్సాహం సామాన్యులకు శాపంగా మారింది నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి మల్లేష్ లిఖిత రేషన్ కోసం దుకాణానికి వెళ్లగా కార్డు రద్దు అయిందని తెలిసింది. విచారించగా ఇంట్లో ఆరో తరగతి విద్యార్థులకు ఆర్టీసీలో ఉద్యోగం ఉందనే నెపంతో కార్డును తొలగించారు. విద్యార్థినికి ఉద్యోగం ఎలా సాధ్యమని వారు ఆ పోతున్నారు. ఇది సాంకేతిక లోపం అని అధికారులు తేల్చి చెప్పారు. రేషన్ కార్డును వెంటనే పునరుద్ధరించాలని అధికారులను కోరారు.

## శ్రీశైలం ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రంలో రికార్డు స్థాయిల విద్యుత్ ఉత్పత్తి



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 30):నాగర్ కర్నూలు జిల్లాలోని శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిలో అరుదైన మైలురాయని అధిగమించింది. 2025 26 సంవత్సరానికి గాను ఈ జల విద్యుత్ కేంద్రం రికార్డు స్థాయిలో 25.90, 09 మిలియన్ల యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించింది. ఇందుకు జెన్కో సీఈవో కెవి సత్యనారాయణ తన హర్షం వ్యక్తం చేశారు. జపాన్ సాంకేతిక పరిజ్ఞానంతో నడుస్తున్న ఈ జల విద్యుత్ కేంద్రాల్లో 6 యూనిట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు.

## చందాపూర్ గ్రామానికి బీటి రోడ్డు వేయాలి



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 30): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలంలోని చందాపూర్ గ్రామానికి వెళ్లే దారిలో దాదాపు ఆరు నెలల క్రితం కంకర పరిచిన కాంట్రాక్టర్ బిటి రోడ్డు వేయడం మర్చిపోయారు. దీంతో రహదారిపై కంకర తేలి వాహనదారులు స్థానికులు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న రోడ్డు పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పర్యాటక కేంద్రంగా సోమశిల

**సోమశిల-అలంపూర్ టూరిజం మాస్టర్ ప్లాన్.**
**జిల్లా పర్యటకశాఖ అధికారి కలవరాల నరసింహ.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 30): నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ పరిధిలోని సోమశిల ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సోమశిల- అలంపూర్ టూరిజం మాస్టర్ ప్లాన్ లో భాగంగా పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట రామలింగేశ్వర ఆలయ ప్రాంతాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు కృషితో పర్యాటక రకంగా నాగర్కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కలవరాల నరసింహ వెల్లడించారు. మంచాలకట్ట కృష్ణ పుష్కర ఘాటును ఆయన సందర్శించారు. పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామంలో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని కృష్ణ పుష్కర ఘాటును గ్రామ సర్పంచ్ చంద్రమ్మ వెంకటేష్ ఉపసర్పంచ్ శివతో కలిసి జిల్లా పర్యటక శాఖ అధికారి కల్వరాల నరసింహ పరిశీలించారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంచాలకట్ట గ్రామాన్ని పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా మంచాలకట్ట పుష్కర రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సోమశిల- అలంపూర్ మాస్టర్ ప్లాన్ లో చేర్చడం జరిగిందన్నారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమశిల- అలంపూర్ మాస్టర్ ప్లాన్ కు నిధులు కేటాయించి మంచాలకట్ట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాలకట్ట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుమయ్య, బాలరాజు గోవిందు కురుమూర్తి,రాఘవేందర్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కెరటం
తెలుగు దిన పత్రిక
మంగళవారం 31.03.2026

# సలేశ్వరం క్షేత్రం అద్భుత వైభవం

**అడవిలో వెలసిన ఆధ్యాత్మిక క్షేత్రం**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 30): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని నల్లమల్ల గుండెల్లో కొలువైన సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటుంది. ఎత్తైన కొండల మధ్య, రాత్రి గుహల మధ్య జాలువారే జలపాతాల చెంత వెలసిన లింగమయ్య స్వామిని దర్శించుకోవడానికి భక్తులు కాలిబాటన వెళతారు. దాదాపు పది కిలోమీటర్ల మేర కొండ కోన మార్గాలలో ప్రయాణించి లోతైన లోయలో వెలసిన లింగమయ్య స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఏప్రిల్ 1 నుండి ప్రారంభం కానున్న సలేశ్వరం జాతరకు నాగర్ కర్నూల్ డిపో, అచ్చంపేట డిపో నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

# ఏసీబీ అధికారులకు చిక్కిన ఎస్సై హరిప్రసాద్ రెడ్డి




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 30): నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట పోలీస్ స్టేషన్‌లో మహబూబ్నగర్ జిల్లా ఏసీబీ డి.ఎస్.పి ఆధ్వర్యంలో అధికారులు సోమవారం రైడ్ చేయగా 20,000 లంచం తీసుకుంటుండగా ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనంతరం ఎసిబి డిఎస్పి బాలకృష్ణ వెల్లడించిన వివరాలు ప్రకారం ఓకే స్వయంవరంలో 30,000 వేల రూపాయలు డిమాండ్ చేశారని బాధితుడు నుంచి 20,000 లంచం తీసుకుంటుండగా పట్టుకుని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఇసుక కేసులో ట్రాక్టర్ జెసిబి పట్టుకున్న పోలీసులు మైనింగ్ అధికారులు 60,000 ఫైన్ విధించారని, ఫైన్ చెల్లించిన తర్వాత వాహనాల విడుదలకు ఎస్సై లంచం డిమాండ్ చేశారని 30,000 ఇస్తేనే వాహనాలు రిలీజ్ చేస్తానని, ఎస్ఐ తెలిపినట్లు వాయిస్ రికార్డ్స్ తో బాధితుడు ఏసీబీ ని ఆశ్రయించగా సోమవారం పోలీస్ స్టేషన్ లో ట్రాప్ వేసి ఎసిబి అధికారులు ఎస్సై ప్రసాద్ రెడ్డి ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు.

## బెట్టింగ్ జోలికి వెళ్లకండి ప్రాణాల మీదకు తెచ్చుకోకండి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు



తెలంగాణ కెరటం నారాయణఖేడ్ ప్రతినిధి మార్చ్ 30 ఐపీఎల్ నడుస్తుంది తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చున్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ ఐపీల్ బెట్టింగ్ యాప్స్ లకు బానిసలుగా మరి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారు, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు. ఆన్‌లైన్ బెట్టింగ్ ఆప్స్ మాటున ప్రమాదకర మాల్ వేర్ ఉంది, ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉంది, ఈ బెట్టింగ్ యాప్ ల పట్ల యువత , విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం. ఎవరైనా ఎక్కడైనా బెట్టింగ్ ఆడినట్లు గానీ, ఆడిస్తున్నట్టు గానీ తెలిస్తే పోలీసు వారికి తెలియజేయండి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది, తల్లిదండ్రులు కూడా మీ పిల్లలు బెట్టింగ్ పై దృష్టి మరలకుండా చూడాలి అని హెచ్చరిస్తున్నాం.

# అంగన్వాడీ సెంటర్లను ఉపయోగించుకోవాలి



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 30 చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ సెంటర్లను ఉపయోగించుకోవాలని మరిపెడ మున్సిపాలిటీ 13 వ వార్డు కౌన్సిలర్ గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి అన్నారు.సోమవారం మరిపెడ పట్టణం లోని 13వ వార్డు లోగల అంగన్వాడీ సెంటర్ లో ఆరోగ్య లక్ష్మి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్ మాట్లాడుతు చిన్నారుల శారీరక ఎదుగుదలకు, ప్రాథమిక విద్యాభ్యాసానికి ఎంతో దోహద పడుతాయని పేర్కొన్నారు. అంగన్వాడీ సెంటర్ లను అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ముదిరెడ్డి శ్రీలత, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చిన్నంబావి పెంటవెల్లి మండలాల్లో పండిద్దిన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాబియాన్ పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 30): నాగర్ కర్నూలు పార్లమెంట్ । కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి ఉ పెంట్లవల్లి మండలాలలోపండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహోభియాన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ. పార్టీ సిద్ధాంతాల బలోపేతం, సేవా తత్వం, గ్రామస్థాయి నుండి బూత్ స్థాయి వరకు కార్యకర్తల సామర్థ్యాన్ని మరింత పెంపొందించే విధంగా ఉండాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీ నాగేందర్ గౌడ్ , శ్రీ శ్రీధర్ రెడ్డి, శ్రీ శ్రీనివాస్ గౌడ్ , శ్రీ బుడ్డన్న పాల్గొన్నారు.

# ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి ప్రజావాణి దరఖాస్తులు 78



తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చ్ 30. సూర్యాపేట జిల్లా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు..సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి గ్రీవిన్స్ లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తు లను పరిష్కరించాలని తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 33 దరఖాస్తులు, డి ఆర్ డి ఏ 6, డి పి ఓ 5, డి డబ్ల్యూ ఓ 5, మిగిలిన 29 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 78 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే సీతారామా రావు, సీఈఓ జిల్లా పరిషత్ శిరీష, రెవెన్యూ డివిజన్ అధికారి వేణు మాధవరావు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**వలు సమస్యలపై వినతులు స్వీకరించిన కలెక్టర్ బి.సత్యప్రసాద్ ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య :74**




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 30 : ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ..పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 74 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్రెడ్డి, నరసింహారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులు



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా ప్రతినిధి. సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతున్న నేపథ్యంలో, పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌరవనీయులు పూజల హరికృష్ణ కృషితో నంగునూర్ మార్కెట్ కమిటీ లో పార్టీకి సేవలందించిన నాయకులకు పదవులు రావడం కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా నంగునూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకుని పూజాల హరికృష్ణ కి పాలాభిషేకాలు నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. హరికృష్ణ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ, సాధారణ కార్యకర్తలకు కూడా న్యాయం చేసే నాయకుడిగా ఎదిగారని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నారు. అదేవిధంగా పార్టీకి వ్యతిరేకంగా పని చేసే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. పార్టీ లైన్ దాటి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీ లో స్థానం ఉండదని హెచ్చరించారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేసే వారికి మాత్రమే గౌరవం, గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.కష్టపడే కార్యకర్తలకు సరైన సమయంలో సరైన అవకాశాలు కల్పించడంలో పూజల హరికృష్ణ ముందుంటారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే నాయకుడిగా ఆయన అందరి మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు.హరికృష్ణ నాయకత్వంలో సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతోందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ కి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమము లో, ఎ ఎం సి వైస్ చైర్మెన్ సాదుల పవన్ కుమార్ , రాజగోపాల్ పేట్ సర్పంచ్ కృష్ణా,కాటం కనకయ్య,ఎండీ ఇమ్రాన్, రంగు అశోక్ గౌడ్, తిప్పని రాజేష్, జీవన్ నాయక్, శ్యామ్ రెడ్డి, రంగరెడ్డి, సురేందర్ రెడ్డి,సంతోష్ రెడ్డి, ప్రభాకర్, మహేష్, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సోలిపూరులో జోరుగా పారిశుద్ధ్యం పనులు -- డ్రైనేజ్ సమస్యకు తక్షణ పరిష్కారం



తెలంగాణ కెరటం ప్రజా ప్రతినిధి.షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు సోలిపూరు గ్రామంలో పారిశుద్ధ్యం పనులు జోరుగా కొనసాగుతున్నాయి. ఇటీవల డ్రైనేజ్ జామ్ కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డ్ ప్రజల సమస్యపై ఐదో వార్డ్ కౌన్సిలర్ శిరీష అనిల్ కుమార్ తక్షణమే స్పందించారు.మహేష్ యాదవ్, బిక్షపతి మరియు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి డ్రైనేజ్ శుభ్రపరిచే పనులను ముమ్మరం చేశారు. వార్డ్ ప్రజల కోరిక మేరకు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన ప్రజాప్రతినిధులు మరియు సిబ్బందిని స్థానికులు అభినందిస్తున్నారు.

# తెలంగాణ జాగృతిలో చేరిన గుండేటి ప్రీతి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 30 : తెలంగాణ జాగృతి భవన్ లో ఆదివారం జరిగిన చేరికల కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ నాయకురాలు శ్రీమతి గుండేటి ప్రీతీ తన అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సింగ్, రాష్ట్ర మహిళా జాగృతి ప్రెసిడెంట్ మారుపల్లి మాధవి ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా శ్రీమతి ప్రీతీ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉద్యమ స్ఫూర్తి, పార్టీ సిద్ధంతాలకు ఆకర్షతురాలినై పార్టీలో చేరినట్టు తెలిపారు. ముందు ముందు ఏ కార్యక్రమాలు ప్రకటించిన వాటిని సమర్థవంతంగా నిర్వహించి, రాబోయే అసెంబ్లీ ఎన్నికల వరకు పార్టీ పటిష్టత కోసం కృషి చేసి కవితక్కను తెలంగాణ ముఖ్యమంత్రిని చేసే వరకు విశ్రమించేది లేదని అన్నారు. కవితక్క నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు తెలంగాణ జాగృతిలో చేరి బాగాస్వాములు కావాలని, తెలంగాణ రాష్ట్ర మొట్ట మొదటి మహిళా ముఖ్యమంత్రిగా కవితక్కను చూడాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని శ్రీమతి గుండేటి ప్రీతీ అన్నారు. జాగృతిలో చేరడానికి తనను ప్రోత్సహించిన జాగృతి స్టేట్ అధికార ప్రతినిధులు శ్రీకాంత్ గౌడ్, గీతా గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలది ఉమాదేవి, సంజీవ్ కుమార్, హరీష్, కావ్య, నర్సయ్య, నరహరి, రాజేష్, సుమలత, విశాలి, శిరీష పాల్గొన్నారు.

# గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ను మర్యాదపూర్వకంగా కలిసిన లగ్గాని



హైదరాబాద్, మార్చి 30: ప్రసిద్ధ రాజకీయ విశ్లేషకులు, ఎలిక్ టెక్ సాఫ్ట్వేర్ చైర్మన్ డాక్టర్ లగ్గాని శ్రీనివాస్ సోమవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్రానికి ఇటీవల నూతనంగా గవర్నర్ గా నియమితులైన శివ ప్రతాప్ శుక్ల ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ కు శ్రీ కృష్ణుని ప్రతిమను అందజేసి డాక్టర్ లగ్గాని శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

# పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణ అభియాన్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 30 : భారతీయ జనతా పార్టీ మేడిపెల్లి, భీమారం మండల శాఖల ఆధ్వర్యంలో సోమవారం "పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణ అభియాన్" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు హాజరై కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చెన్నమనేని వికాస్ మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న ఏకైక పార్టీ అని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లడంలో శిక్షణ కార్యక్రమాల ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ చూపిన అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రతి కార్యకర్త అర్థం చేసుకుని ప్రజలకు చేరవేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం కార్యకర్తల బాధ్యత అని అన్నారు. శిక్షణ ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడంతో పాటు సమాజానికి సేవ చేయాలనే స్ఫూర్తి కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, మధుకర్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, మేడిపల్లి, భీమారం మండల అధ్యక్షులు చిట్యాల సురేష్, శివకుమార్, నాయకులు ముంజ శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 30 : భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్.. అలైవ్ – ఏ క్యాంపెయిన్ ఫర్ సేఫర్ రోడ్స్" కార్యక్రమంలో భాగంగా సోమవారం కోరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు చెందిన లారీ, ఐచర్, ఇతర భారీ వాహనాల డ్రైవర్లు, యజమానులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై, ట్రాఫిక్ నియమాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యత, రహదారి భద్రతపై మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం "అరైవ్.. అలైవ్" కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు, ఎలా జరుగుతాయో ముందుగా ఊహించలేమని, కాబట్టి నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని అన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రాత్రి సమయంలో వాహనాలను రోడ్డు పక్కన నిలిపే సందర్భాల్లో రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని, తద్వారా ఇతర వాహనదారులకు వాహనాలు స్పష్టంగా కనిపించి ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అధిక ప్రకాశం ఉన్న ఎల్ఈడి లైట్లు ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తాయని, వాటిని నియంత్రణలో వినియోగించాలని సూచించారు. అలాగే అధిక లోడ్‌తో లారీలు, ఐచర్ వాహనాలు నడవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా లారీలు, వ్యాన్ వాహనాలకు రేడియం స్టిక్కర్లను అతికించి, డ్రైవర్లకు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ అశోక్ కుమార్, మెట్‌పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు, కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, ఎంవిఐ శ్రీనివాస్ తదితరులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కోరుట్ల సీఐ సురేష్ బాబు, మెట్‌పల్లి సీఐ అనిల్ కుమార్, కోరుట్ల ఎస్సైలు చిరంజీవి, రామచంద్రం, మెట్‌పల్లి ఎస్సై కిరణ్, మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి, కథలాపూర్ ఎస్సై రవికిరణ్, అలాగే లారీ, వ్యాన్ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు, యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## భూమి లేకుండా దళితులకు విముక్తి లేదు

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 30): దళితులకు నిజమైన సామాజిక న్యాయం భూమి పంపిణీ ద్వారానే సాధ్యమని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ స్పష్టం చేశారు. "భూమి లేకుండా దళితులకు విముక్తి లేదు" అని ఆయన పేర్కొన్నారు. దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) నాగర్ కర్నూల్ జిల్లా రెండో మహాసభ మేకల లక్ష్మీనారాయణ, తప్పెట కిరణ్ అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇప్పటికీ వేలాది దళిత కుటుంబాలు భూమిలేకుండా కూలి పనులపైనే ఆధారపడి జీవిస్తున్న దుర్భర పరిస్థితి కొనసాగుతోందని అన్నారు. భూమి లేకపోవడం వల్ల దళితులు ఆర్థికంగా మాత్రమే కాదు, సామాజికంగా కూడా వెనుకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసైన్డ్ భూములు పెద్దల చేతుల్లో అక్రమంగా ఉండటం, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పేదలకు అందకపోవడం తీవ్రంగా విమర్శించారు. భూమి పంపిణీ కార్యక్రమాలు సక్రమంగా అమలు కాకపోవడం వల్ల దళితుల జీవితాల్లో మార్పు రావడం లేదని అన్నారు. ఈ నేపథ్యంలో కోనేరు రంగారావు కమిటీ ఇచ్చిన సిఫారసులను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఆ కమిటీ స్పష్టంగా భూమి సమస్యను పరిష్కరించేందుకు మార్గదర్శకాలు ఇచ్చినా, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. అలాగే, ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు, భూ పంపిణీ వంటి పథకాలు కేవలం ప్రచారానికే పరిమితమైపోయాయని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో భూమి కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉండటం వల్ల దళితులకు అవకాశాలు దూరమవుతున్నాయని తెలిపారు.. దళితులకు నిజమైన స్వావలంబన, గౌరవప్రదమైన జీవనం కల్పించాలంటే ప్రతి భూమిలేని దళిత కుటుంబానికి సాగుభూమి ఇవ్వాలని, అసైన్డ్ భూముల ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. భూమి సమస్యను పరిష్కరించకుండా దళిత సంక్షేమం గురించి మాట్లాడటం మోసపూరిత రాజకీయమని తీవ్రంగా విమర్శిస్తూ, ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు. డి హెచ్ పి ఎస్ రాష్ట్ర రెండో మహా సభలు ఏప్రిల్ 17 ,18 వరంగల్ నగరంలో జరగనున్నాయి. ఈ మహాసభకు 33 జిల్లాల నుండి 500 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ మహాసభల జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ సమావేశంలో డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనంద్ జి, రైతు సంఘం నాయకులు సూర్యశంకర్ గౌడ్, బిజ్జా శ్రీనివాసులు, రవీందర్, చంద్రమౌళి, కొత్త రామస్వామి, చిన్నపాక శ్రీను, బాల పేర, నరసింహ, గిరి, ప్రసాద్ కుమార్, కృష్ణ, సురేష్, బండి శ్రీను, పర్వతాలు, చందు తదితరులు పాల్గొన్నారు.




## కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు జయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 30 : జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ఏప్రిల్ 01 నుండి 03,వ తేది వరకు జరగనున్న సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం రోజున కొండగట్టు ఆలయ పరిసరాల్లో నిర్వహించనున్న జయంతి ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ఏర్పాట్లను ప్రత్యక్షంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ..ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని భావించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. దేవాలయం పరిసర ప్రాంతాల్లో 64 సీసీ కెమెరాలతో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. హెల్ప్ సెంటర్, ప్రత్యేక ఆరోగ్య కేంద్రాలు 06 ప్రదేశాల్లో ఏర్పాటు, ప్రత్యేక స్థలాల్లో భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక టెంట్ ల ఏర్పాటు, మెట్ల దారి మార్గంలో లైటింగ్ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. దీక్ష విరమణ, ప్రసాదాల కౌంటర్ ల వద్ద క్యూ లైన్ల వద్ద బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా, పార్కింగ్ సదుపాయాలు సరిపడా ఉండేలా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు సూచించారు. భక్తులకు తాగునీరు (చలి వేంద్రాలు), మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కొండపైన వైద్య సిబ్బందిని నియమించి, ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని, వడదెబ్బ నివారణకు గాను ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతూ, 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించామని తెలిపారు. జయంతి ఉత్సవ రోజుల్లో నిరంతరంగా 24 గంటల విద్యుత్ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. కోనేరు యందు ఎప్పటికప్పుడు నీరు నింపుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు, దీక్ష స్వాముల సౌకర్యార్థం వేములవాడ, జగిత్యాల, కరీంనగర్ నుండి ప్రత్యేకంగా బస్సుల నడుపనున్నట్లు తెలిపారు. దేవస్థానం పరిధిలో, గుట్ట కింద గల వీధులలో పారిశుధ్య సిబ్బందిని అవసరం మేరకు కేటాయించి నిరంతరం శానిటేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఆయా విధులు కేటాయించిన అధికారులకు వసతులు కల్పించిన చోటే బస చేసి, అప్పగించిన విధులను భాధ్యతగా నిర్వర్తించి, జయంతి ఉత్సవాలు ఘనంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిపివో మదన్ మోహన్, ఆలయ ఈవో అంజనా రెడ్డి, ఎమ్మార్వోలు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు మహిళ మృతి

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 30): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం నిజాంబాద్ గ్రామ సమీపంలో సోమవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి పిడుగు పడి ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మండలంలో ఒక్కసారిగా మారిన వాతావరణం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడటంతో ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు తెలిపారు.



## రేషన్ బియ్యం అక్రమ విక్రయాలపై తాసిల్దార్ హెచ్చరిక

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 30): ప్రభుత్వం అందించే రేషన్ సన్నబియ్యం బ్లాక్ మార్కెట్కు తరలిస్తే డీలర్ల పై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట తహసిల్దార్ సైదులు హెచ్చరించారు. హాస్టల్ విద్యార్థుల కోసం కేటాయించిన 300 క్వింటాళ్ల బియ్యాన్ని కొందరు వార్డెన్లు అక్రమంగా గోదాంలో నిల్వ ఉంచినట్లు గుర్తించారు. ఈ తీవ్రమైన ఉల్లంఘన పై జిల్లా కలెక్టర్కు నివేదిక సమర్పిస్తామని వారు స్పష్టం చేశారు.



## లక్కీ నంబర్లతో రవాణా శాఖకు 74 లక్షల ఆదాయం జిల్లా రవాణా శాఖ అధికారి చిన్నబాబు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 30): నాగర్ కర్నూలు జిల్లాలో వాహనాల కొనుగోలు పెరగడంతో ఫ్యాన్సీ నెంబర్లకు క్రేజ్ పెరిగింది 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్కీ నంబర్ల వేలం ద్వారా 74,84 లక్షల ఆదాయం సమకూరినట్లు జిల్లా రవాణా అధికారి చిన్నబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు తమకు ఇష్టమైన నంబర్ల కోసం పోటీపడి మరీ లక్షలు వెచ్చించాలని తెలిపారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించండి ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించిన బహుజన సమాజ్ పార్టీ ముల్కల్ల రాజేంద్రప్రసాద్

తెలంగాణ కెరటం, మార్చి 30,మందమర్రి టౌన్ మందమర్రి పట్టణంలోని విద్యుత్ సమస్యలపై, గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సమస్యలపై ప్రజావాణిలో మందమర్రి మండల ప్రత్యేక అధికారి ఎన్,రాజేశ్వర్ కి మండలంలోని గ్రామీణ పట్టణ విద్యుత్ పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించిన బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ)నాయకులు సోమవారం ముల్కల్ల రాజేంద్రప్రసాద్ విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు ప్రత్యేక అధికారి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సంబంధిత విద్యుత్ శాఖ ఇంజనీర్ కు జిల్లా కలెక్టర్ కి పిర్యాదు పంపించి సమస్య పరిష్కరిస్తానని ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ విషయమై వారికి బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ధన్యవాదాలు తెలియజేస్తుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మందమర్రి మండల అధ్యక్షులు ఎస్ కే,రహీం బాబా తదితరులు పాల్గొన్నారు.




## బుగ్గోనిగూడలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్న మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్



తెలంగాణ కెరటం నందిగామ ప్రతినిధి. నందిగామ మండల పరిధిలోని బుగ్గోనిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతన గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల గృహ కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇలాంటి గృహ పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన స్థాయి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, ఉప సర్పంచ్ బుగ్గ బేబీ అనిల్, గ్రామ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మరియు గ్రామ సర్పంచులు మంకాల శ్రీశైలం, గొల్లపల్లి అశోక్, మాజీ సర్పంచ్ బయ్యని రజినిత వీరేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ స్వామి గౌడ్, చేగురు ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల బుచ్చయ్య, గుండాల సాములయ్య, బుగ్గ నరసింహ, బుగ్గ శ్రావణ్, బుగ్గ భాస్కర్, గుల్ల రామచంద్ర, బుగ్గ కుమార్, వార్డు సభ్యులు బుగ్గ నవనీత నరసింహ, బుగ్గ భాస్కర్, బుగ్గ ప్రభాకర్, బుగ్గ మాదేవి, బుగ్గ రమేష్, బండోనీగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు, ఉపాధ్యక్షుడు యాదయ్య, ఎం భాస్కర్ గౌడ్, టీచర్ పాండు, పాల్గొని, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డిఫెన్స్ గా నిదానంతో వాహనాలు నడపాలి ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడం ఆర్టీసీ డ్రైవర్ల విధి.. సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్

తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 30. సూర్యాపేట జిల్లా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈరోజున సూర్యాపేట పట్టణంలో గల ఆర్టీసీ బస్టాండ్ డిపో నందు బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి డిఎస్పి ప్రసన్నకుమార్ హాజరై వాహన డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చాల్సిన బాధ్యత ఆర్టీసీ డ్రైవర్ల పై ఉన్నదని డిఎస్పి తెలిపారు. నిబంధన ప్రకారం వాహనాలను నడపాలని అతివేగంగా వెళ్లకుండా నిదానంగా వెళ్లాలని సూచించారు, ఆర్టీసీ సిబ్బందితో వాహనాలను జాగ్రత్తగా నడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు ప్రమాదాల నివారించడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని వాహనాలు నిదానంగా నడపాలని, పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని కోరారు, రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. రోడ్డు ప్రమాదంలో ఏ ఒక్క వ్యక్తి మరణించకూడదని ఇందుకోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా వాహనాలు నడపాలని కోరారు. కార్యక్రమం నందు పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఆర్టీసీ అధికారులు, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ఆర్టీసి సిబ్బంది ఉన్నారు.



## జిల్లా వ్యాప్తంగా బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి




తెలంగాణ కెరటం మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 30 ప్రతి బాలికకు వ్యాక్సిన్ అందేలా చర్యలు కలెక్టర్ మను చౌదరి 24/7 పిహెచ్‌సీల ద్వారా అవగాహన, పూర్తి స్థాయి అమలు **మేడ్చల్ జిల్లా, కీసర:** మహిళల ఆరోగ్య రక్షణలో కీలకమైన గర్భాశయ క్యాన్సర్ నివారణ దిశగా మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కీలక అడుగు వేసింది. 14--15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ అందించే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మను చౌదరి కీసర మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ప్రాణాంతకంగా మారే గర్భాశయ క్యాన్సర్‌ను ముందుగానే నివారించేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అత్యంత ప్రభావవంతమైందని తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్, హాస్టల్స్, పాఠశాలల్లో చదువుతున్న బాలికలందరికీ ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యాక్సినేషన్ ప్రక్రియపై ప్రత్యక్షంగా తెలుసుకున్న కలెక్టర్, డోసుల వివరాలు, అమలు విధానం గురించి ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సిన్ తీసుకున్న బాలికలకు సర్టిఫికెట్లు అందజేస్తూ, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, బీసీ, ఎస్సీ, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్‌లో చదువుతున్న బాలికలను ప్రత్యేకంగా గుర్తించి వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని సూచించారు. డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో అన్ని శాఖల సమన్వయంతో బాలికలను మొబిలైజ్ చేసి, ఒక్కరికీ కూడా వ్యాక్సిన్ మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని అన్ని 24/7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు, బాలికల్లో అవగాహన పెంచి స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న లేదా వివిధ కారణాలతో అందుబాటులో లేని బాలికలను గుర్తించి వారికి కూడా వ్యాక్సిన్ అందించేలా ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. అనంతరం పిహెచ్‌సీని పరిశీలించిన కలెక్టర్, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అవసరమైన మరమ్మత్తులకు అనుమతి ఇస్తూ, అదనపు నిధులు అవసరమైతే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. మందుల గదిని తనిఖీ చేసి, ఎక్స్‌పైరీ తేదీలను కచ్చితంగా పరిశీలిస్తూ నాణ్యమైన మందులు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ రాజేష్, జిల్లా డీఎంహెచ్ఓ ఉమాగౌరి, డిప్యూటీ డీఎంహెచ్ఓ సత్యవతి, పీఓ కౌశిక్, పిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ మంజుల, ఆరోగ్య సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

## నెలల తరబడి మంచినీటి కోసం ఇందిరమ్మ కాలనీవాసుల పోరాటం



తెలంగాణ కెరటం మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 30 పేదల ప్రాథమిక అవసరమైన తాగునీటి కోసం మహిళలు వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి కీసరలో వెలుగుచూసింది. కీసర సర్కిల్ పరిధిలోని కీసర డివిజన్ చిర్యాల్ జిన్నారం కాలనీలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లలో నివసిస్తున్న మహిళలు సోమవారం కీసర సర్కిల్ కార్యాలయం వద్ద కాళీ బిందెలతో నిరసనకు దిగారు. గత ఏడు నెలలుగా తమ కాలనీలో తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని, ప్రతి రోజు నీళ్ల కోసం అవస్థలు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, అధికారులు మాత్రం కనీస స్పందన చూపడం లేదని విమర్శించారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోవడంతో, ప్రజావాణి కార్యక్రమంలో కూడా తమ సమస్యలను వినిపించినా ఎలాంటి పరిష్కారం రాలేదని తెలిపారు. సమస్యను పట్టించుకోకపోవడం వల్లే ఈరోజు కాళీ బిందెలతో నిరసనకు దిగాల్సి వచ్చిందని అన్నారు. జీహెచ్‌ఎంసీలో విలీనం అయిన తర్వాత తమ కాలనీ అభివృద్ధి అవుతుందని ఆశించినా, పరిస్థితి మరింత దయనీయంగా మారిందని మహిళలు పేర్కొన్నారు. టాక్స్ వసూలు చేయడంలో చూపుతున్న చురుకుదనం, తాగునీరు అందించడంలో కనిపించడం లేదని మండిపడ్డారు."మాకు పన్నులు వేయడం మాత్రమే తెలుసు... కానీ నీళ్లు ఇవ్వడం మాత్రం తెలియదా?" అంటూ మహిళలు అధికారులను ప్రశ్నించారు. "ప్రతిరోజూ టాక్స్ కోసం వస్తారు, కానీ మా సమస్యలు చూడటానికి ఒక్కసారి కూడా రావడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసనతో కీసర సర్కిల్ కార్యాలయం వద్ద కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని మహిళలు హెచ్చరించారు. "ఏడు నెలలుగా నీళ్ల కోసం బాధపడుతున్నాం... పిల్లలతో కలిసి ఇబ్బందులు పడుతున్నాం. ఎన్నిసార్లు చెప్పినా స్పందన లేదు. ఇప్పటికైనా అధికారులు మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం: కామారెడ్డిలో 'అరైవ్ అలైవ్-2026' అవగాహన కార్యక్రమం




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి30: కామారెడ్డి: రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోకుండా ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి గారు ప్రారంభించిన "అరైవే ఎ లైవ్ -2026" కార్యక్రమంలో భాగంగా సోమవారం కామారెడ్డి పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గెలాక్సీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే వెంబడి ఉన్న దాబాలు, హోటల్స్, పంచర్ షాపుల యజమానులు, ఆటో డ్రైవర్లు మరియు సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలలో ఒక వారం పాటు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలో ఏటా హత్యల ద్వారా సుమారు 800 మంది మరణిస్తుండగా, రోడ్డు ప్రమాదాల వల్ల సుమారు 7,500 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా కామారెడ్డి జిల్లాలో గత 2024 సంవత్సరంలో 275 మంది మరణించగా, పోలీసుల ముందస్తు చర్యలు మరియు నిరంతర తనిఖీల వల్ల 2025 నాటికి ఆ సంఖ్య 220కి తగ్గిందని, అంటే ఒకే సంవత్సరంలో 55 మంది ప్రాణాలను కాపాడగలిగామని వివరించారు. ఒక ప్రాణం కోల్పోవడం అంటే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా, భావోద్వేగంగా కుప్పకూలిపోవడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి డ్రంక్ అండ్ డ్రైవ్ (డిడి) కేసులను కఠినంగా అమలు చేయడం, అతివేగాన్ని (ఓవర్ స్పీడ్) నియంత్రించడం మరియు నిరంతర వాహన తనిఖీలు చేపట్టడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు ఏఎస్పీ వెల్లడించారు. అలాగే, ప్రమాదం జరిగిన తర్వాత మొదటి 5 నుండి 10 నిమిషాలు (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమని, ఆ సమయంలో వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించాలని సూచించారు. కొన్నిసార్లు అంబులెన్స్ రావడానికి సమయం పడితే, ఆ లోపు బాధితుడికి సిపిఆర్ (కార్డియో పుల్మనరీ రెసుసైటేషన్) చేయడం ద్వారా ప్రాణాలను నిలబెట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ ఆఫీసర్లు మరియు నేషనల్ హైవే అథారిటీ అధికారులు సీపీఆర్ ఎలా చేయాలనే అంశంపై లైవ్ డెమో ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారితో కూడా సీపీఆర్ ప్రాక్టీస్ చేయించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సీఐ రామన్, భిక్నూర్ సీఐ సంపత్, దేవునిపల్లి, రాజంపేట, దోమకొండ, మాచారెడ్డి, రామారెడ్డి ఎస్ఐలతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అత్తను హతమార్చిన కోడలు: 24 గంటల్లోనే కేసును ఛేదించిన గాంధారి పోలీసులు!

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 30: నమ్మించి గొంతు కోసింది.. అత్తను అత్యంత కిరాతకంగా చంపి, ఏమీ ఎరగనట్లుగా డ్రామా ఆడింది. కానీ, గాంధారి పోలీసుల నిశిత విచారణలో ఆ కోడలే నేరం చేసినట్లు తెలిసింది. సీతాయిపల్లి గ్రామంలో సంచలనం సృష్టించిన వృద్ధురాలి హత్య కేసును కేవలం 24 గంటల్లోనే ఛేదించి, నిందితురాలిని కటకటాల్లోకి నెట్టారు పోలీసులు తేదీ: 28-03-2026 నాడు ఫిర్యాదురాలు సజ్జనపల్లి శాంతవ్వ, భర్త కాశిరాం, వయసు 55 సంవత్సరాలు, నివాసం భవానిపేట్ గ్రామం, లింగంపేట్ మండలం వారు ఫిర్యాదు చేయగా, ఆమె అన్న కొడుకు బాలరాజు ద్వారా తమ తల్లి రుక్మవ్వ (సీతాయిపల్లి గ్రామం) మరణించిన విషయం ఉదయం సుమారు 7:00 గంటలకు తెలియజేయబడినది. వెంటనే ఫిర్యాదురాలు భవానిపేట్ నుండి సీతాయిపల్లి గ్రామానికి వెళ్లి తన తల్లిని పరిశీలించగా, తల వద్ద రక్తస్రావం ఉండడం గమనించబడింది. అదేవిధంగా చెవి కమ్మలు, మెడలో ఉన్న బంగారు గుండ్లు కనిపించకపోవడం, ఇంట్లో వస్తువులు చెల్లాచెదురుగా ఉండడం గుర్తించబడినది. ఈ విషయంపై అనుమానం వ్యక్తం చేస్తూ, ఫిర్యాదురాలు తన వదిన కోటవ్వను ప్రశ్నించగా, బాధితురాలు కిందపడడంతో తలకు గాయం అయ్యి చనిపోయిందని తెలిపినది. అయితే మధ్యాహ్నం సుమారు 3:30 గంటలకు మృతదేహానికి స్నానం చేయించే సమయంలో తలకు ఏదో ఆయుధంతో కొట్టినట్లుగా, ఎడమ వైపు తీవ్ర గాయం ఉన్నట్లు గుర్తించబడింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఫిర్యాదురాలు తన తల్లి మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ, గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉండవచ్చని గాంధారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇట్టి కేసులో జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో యెల్లారెడ్డి డిఎస్పీ శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో సీఐ సదాశివనగర్ గారు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును




వేగవంతం చేయగా, మృతురాలి కోడలు అయిన కావటి కోటవ్వపై అనుమానం వ్యక్తం చేసి, సదాశివనగర్ సీఐ సంతోష్, గాంధారి ఎస్ఐ ఆంజనేయులు ఘటన స్థలానికి చేరుకొని, అనంతరం హత్యకు గల వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకొని నిందితురాలు అయిన మృతురాలి కోడలు కోటవ్వను అదుపులోకి తీసుకుని విచారించగా, కోటవ్వ రాయితో రుక్మవ్వను తలపై కొట్టి చంపి, ఆమె మెడలో ఉన్న సుమారు 1.5 తులాల బంగారు గుండ్లు మరియు బంగారు కమ్మ దొంగతనం చేసినట్లు విచారణలో వెల్లడైనది. కేసు వివరాల్లోకి వెళితే, గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామానికి చెందిన కావటి రుక్మవ్వ (73)కు ముగ్గురు కుమారులు కలరు. ముగ్గురు కుమారుల్లో పెద్ద కుమారుడు, నడిపి కుమారుడు మృతి చెందగా, చిన్న కుమారుడు హైదరాబాదులో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇందులో నడిపి కుమారుడైన భూమయ్య భార్య అయిన కోటవ్వకు మృతురాలు రుక్మవ్వతో అనేకసార్లు బంగారం, డబ్బుల విషయాలలో గొడవలు జరిగేవి. గత కొన్ని రోజుల క్రితం కోడలు అత్తను డబ్బులు అడగగా ఇవ్వకపోవడంతో కక్ష పెంచుకొని, అత్త దగ్గర ఉన్న బంగారం మరియు నగదును కాజేయాలనే ఉద్దేశంతో, తేదీ 28-03-2026 రాత్రి డబ్బులు ఇవ్వలేదని మరియు దూషించిందని కోపంతో, కోడలు తెల్లవారుజామున అత్త పడుకున్న ఇంటికి వెళ్లి రాయితో తలపై దాడి చేసి హత్య చేసింది. హత్య అనంతరం ఘటనను బయటపడకుండా ఉండేందుకు రక్తపు ఆనవాళ్లను తుడిచేసి, బంగారు ఆభరణాలు దొంగిలించింది. నిందితురాలి వివరాలు: కావటి కోటవ్వ, భర్త: భూమయ్య, వయసు 63 సంవత్సరాలు, నివాసం సీతాయిపల్లి గ్రామం. నిందితురాలి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నవి: 13.8 గ్రాముల బంగారు గుండ్లు మరియు 1.2 గ్రాముల బంగారు చెవి కమ్మ ఒకటి. నిందితు రాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడమైనది. కేసును అత్యంత వేగంగా ఛేదించిన సదాశివనగర్ సీఐ బి. సంతోష్ కుమార్, గాంధారి ఎస్ఐ ఆంజనేయులు, మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రవి కుమార్, కానిస్టేబుల్ లు సాందీప్ జానకిరాము, లను జిల్లా ఎస్పీ గా ప్రత్యేకంగా అభినందించారు.


## కామారెడ్డి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు ద్వారా పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.15,000 జరిమానా జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 30: యెల్లారెడ్డి పోలీసుల పకడ్బందీ దర్యాప్తు - సాక్ష్యాధారాలతో నిరూపితమైన నేరం చిన్నారులపై దారుణాలకు తావులేదు -- చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరు బాధితురాలికి భరోసా - నేరస్తుడికి శిక్ష: అంకితభావంతో పనిచేసిన అధికారులను అభినందించిన కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ చిన్నారుల రక్షణే మన అందరి బాధ్యత! 2025లో నమోదైన కేసులో 2026లోనే నిందితుడికి 20 ఏళ్ల శిక్ష పడటం కామారెడ్డి పోలీసుల నిబద్ధతకు నిదర్శనం. అఘాయిత్యాలకు ఒడిగట్టే నేరస్తులు ఎంతటి వారైనా చట్టం నుండి తప్పించుకోలేరని ఈ తీర్పు నిరూపించింది. బాధితులకు అండగా ఉండి, సత్వర న్యాయం అందించడమే మా ప్రథమ కర్తవ్యం అని జిల్లా ఎస్పి శ్రీ రాజేష్ చంద్ర ఐపిఎస్ తెలిపారు. ఫిర్యాదురాలు తేదీ 25-02-2025 రాత్రి సుమారు 10:00 గంటల సమయంలో తన కూతురు మరియు కుటుంబ సభ్యులతో కలిసి ఇంటిలో నిద్రించారు. మరుసటి రోజు తేదీ 26-02-2025 ఉదయం సుమారు 4:00 గంటలకు లేచి చూడగా, తన కూతురు ఇంటిలో కనిపించలేదు. వెంటనే చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువులు మరియు తెలిసిన వారి వద్ద వెతికినా ఎటువంటి ఆచూకీ లభించలేదు. అనంతరం ఫిర్యాదురాలు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు వివరాల్లోకి వెళితే: గండి మాసానిపేట గ్రామానికి చెందిన చెర్ల ప్రశాంత్ (24 సంll, తండ్రి: కాంతయ్య) అనే వ్యక్తి, బాధితురాలికి బంధువు. కుటుంబ సమస్యల వల్ల తన భార్యతో వేరుగా జీవిస్తున్న అతడు, తన స్వార్థ ప్రయోజనాల కోసం 10వ తరగతి చదువుతున్న అమాయక బాలికను లక్ష్యంగా చేసుకున్నాడు. పరిచయం పెంచుకుంటూ, ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి, "నిన్ను పెళ్లి



చేసుకుంటాను" అని నమ్మబలికాడు. అతని మాటలను నమ్మిన ఆ బాలిక, తనకేం జరుగుతుందో అర్థం చేసుకోలేని వయసులో ఉండటంతో అతని వలలో పడిపోయింది. ఇదే అవకాశంగా తీసుకున్న నిందితుడు, పలుమార్లు ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అంతటితో ఆగని నిందితుడు, ముందస్తు ప్రణాళికతో బాధితురాలిని పూర్తిగా తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఫోన్ ద్వారా సంప్రదించి, 26-02-2025 తెల్లవారుజామున సుమారు 5:00 గంటల సమయంలో ఇంటి బయటకు రావాలని చెప్పాడు. అతని మాటలు నమ్మిన బాధితురాలు బయటకు రాగానే, ఆమెను తనతో పాటు హైదరాబాద్‌కు తీసుకెళ్లాడు. అక్కడ కొంతకాలం వివిధ ప్రదేశాల్లో ఉంటూ, తన వికృత చర్యలను కొనసాగించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి, చివరకు హైదరాబాద్‌లో బాధితురాలిని గుర్తించి సురక్షితంగా రక్షించారు. అనంతరం బాధితురాలు వాంగ్మూలం ఆధారంగా నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. బాధితురాలు, కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలను విచారించి నిందితుడు చెర్ల ప్రశాంత్, 24 సం: (తండ్రి: కాంతయ్య, గండి మాసానిపేట (గ్రామం)ను అరెస్ట్ చేశారు. అనంతరం అన్ని రకాల సాక్ష్యాధారాలు సేకరించి పోక్సో చట్టం కింద కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వా పరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన గౌరవ జిల్లాలోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు (రేప్ ఉ పోక్సో కేసుల విచారణ కోర్టు (జిల్లా న్యాయమూర్తి) డా. సి హెచ్.వి వి ఆర్ వరప్రసాద్ కేసు రుజువు అయిందని తేల్చి, నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.15,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు, బలమైన సాక్ష్యాల సమర్పణతో సమర్థంగా విచారణ చేసిన అప్పటి డీఎస్పీలు ఏ. శ్రీనివాసులు, ఎస్. శ్రీనివాస్ రావు (ప్రస్తుత ), పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కె. శేషు , కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఎస్‌హెచ్ఓ శ్రీ బి. మహేష్ , సీఐ శ్రీ డి. రాజా రెడ్డి, డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ యస్. సాయిలు గారిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ప్రణాళికాబద్ధంగా సమస్యల పరిష్కారం చేయాలి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్




తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 30. సూర్యాపేట జిల్లా వార్డు సమస్యల పరిష్కారంలో పాలక మండలి కీలక పాత్ర, ఆదాయ వనరులు పెంచి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి,పన్నులు, బిల్లుల వసూళ్లలో ప్రజలను చైతన్యపరచాలి.....కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.సూర్యాపేట.జిల్లా కేంద్రంలో సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం స్థానిక రవి మహల్ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అధ్యక్షతన నిర్వహించిన పురపాలక సంఘం 2025-26 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్, 2026-27 ముసాయిదా బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.వార్డు స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా పరిష్కరించడం మున్సిపల్ పాలక మండలి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.నూతన పాలక మండలి తొలి సమావేశంలోనే రూ.107.30 లక్షలతో తో బడ్జెట్ రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ బడ్జెట్ లక్ష్యాలకు అనుగుణంగా మున్సిపాలిటీ ఆదాయ వనరులను పెంపొందించి పట్టణ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పట్టణంలో పరిశుభ్రత నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.రోడ్లు, మురికి కాలువలు, కల్వర్టులు, తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మహిళల భద్రత, సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.మున్సిపాలిటీకి రావలసిన ఇంటి పన్ను, నల్లా బిల్లులు, ఇతర బకాయిల వసూళ్లలో ప్రజలను చైతన్యపరచి సమయానికి చెల్లించేలా ప్రోత్సహించాలని అన్నారు. అక్రమ భవన నిర్మాణాలను అరికట్టి, మున్సిపాలిటీకి ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా మున్సిపాలిటీ ఆస్తులను పరిరక్షించడంపై దృష్టి సారించాలని, గతంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో సూర్యాపేట మున్సిపాలిటీ సాధించిన గుర్తింపును తిరిగి సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి మొరిశెట్టి నివేదిత లక్షాధి, వైస్ ఛైర్పర్సన్ యం. డి. షఫీ ఉల్లా, కమీషనర్ సి. ఎచ్. హన్మంతరెడ్డి, మున్సిపల్ పాలక మండలి సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో 117 దరఖాస్తులు -జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 30: ప్రతీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో 117 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారులు తమ సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, మధుమోహన్, సీఈఓ చందర్, ఆర్ డి ఓ యన్ వి గిరి లు అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన వివిధ రకాల సమస్యల పై వచ్చిన అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులనుద్దేశించిమాట్లాడుతూ అర్జీదారుల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పెండింగ్ లో లేకుండా వెంట వెంటనే పరిష్కరించాలని, పరిష్కారం కాని దరఖాస్తుల పై వివరంగా దరఖాస్తుదారునికి తెలపాలని అన్నారు. ఈ ప్రజావాణి లో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రీడ పాఠశాల విద్యార్థుల ఎంపిక



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 30): నాగర్ కర్నూల్ జిల్లాలో క్రీడా పాఠశాల విద్యార్థుల ఎంపిక సోమవారం నాటికి ముగిసింది. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎంపికలకు జిల్లా నలుమూలల నుంచి 78 మంది బాల,బాలికలు హాజరయ్యారు. ఈ క్రీడా పాఠశాలలో 4వ తరగతి కోసం ఎంపికలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో ఎంపికైన బాల బాలికలు రాష్ట్రస్థాయిలో ఏప్రిల్ 1న హైదరాబాద్ హాకీంపేటలో నిర్వహించే ఎంపికల్లో పాల్గొనాల్సి ఉంటుంది.

## హమాలీ కార్మికులకు ఐదు రూపాయల భోజనం (ఇందిరమ్మ క్యాంటీన్) ఏర్పాటు చేయాలి



తెలంగాణ కెరటం మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 30 మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్లోని జవహర్ నగర్ , బాలాజీ నగర్ కాలనీ అడ్డా వద్ద ఐదు రూపాయల భోజనం పథకం ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని కీసర సర్కిల్ 01 డివిజన్ 03, ప్రాంతంలో బాలాజీ నగర్ అడ్డా భవన నిర్మాణ మరియు హమాలి కార్మికులకు ఐదు రూపాయల భోజనం (ఇందిరమ్మ క్యాంటీన్) ఏర్పాటు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చింతకింది అశోక్ తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... అడ్డా కార్మికులకు రోజువారి కూలీ దొరకడం గగనమైన పరిస్థితిలో కూలీలందరూ అర్ధకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జవహర్ నగర్ ,బాలాజీ నగర్ అడ్డా ప్రాంతంలో సుమారు 300 మందికి పైగా కార్మికులు ఉపాధి కోసం అడ్డాల వద్ద పడిగాపులు పడుతున్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము ఇందిరమ్మ కాంటీన్ ఐదు రూపాయల భోజనం పథకాన్ని అడ్డాల వద్ద అమలు చేయాలన్నారు. దేనికి సానుకూలంగా స్పందించిన కమిషనర్ వీలైనంత తొందరలో ఐదు రూపాయల భోజనం పథకాన్ని ఇందిరమ్మ క్యాంటీన్ అందుబాటులో తీసుకురావడం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కీసర మండల కార్యదర్శి బంగారు నర్సింగ్ రావు మరియు సిఐటియు నాయకులు నగేష్, శివన్నారాయణ, కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎస్సారెస్పీ కెనాల్ లో మహిళ మృత దేహం లభ్యం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 30 : మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన సార్ల నారాయణ భార్య సార్ల లక్ష్మి 58 సంవత్సరాలు అనే మహిళ గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతూ, ఎంతకీ కడుపు నొప్పి తగ్గకపోయేసరికి ఆదివారం రాత్రి సమయంలో వెల్లుల్ల గ్రామం చివర్లోని ఎస్సారెస్పీ కాలువలో దూకి చనిపోగా, వరదలో కొట్టుకొని వచ్చి మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ లో శవం పైకి తేలింది. సమాచారం అందుకున్న మృతురాలి భర్త శవం తన భార్యదేనని గుర్తించాడు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు మేడి పెల్లి పోలీసులు ఘటన స్థలానికి వెల్లి ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## ఏప్రిల్ 2 నుండి నిర్వహించే గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 30: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణలో, ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రామ సభలు, వార్డు , మున్సిపల్ సభల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.గ్రామ సభలు, మున్సిపల్ సభలను పండుగ వాతావరణంలో నిర్వహించడంతో పాటు ప్రజలు, ప్రజా ప్రతినిధులు చురుకుగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభల నిర్వహణపై నివేదికలను సిద్ధం చేసి గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించాలని, ప్రజా ప్రతినిధులకు ముందస్తుగా ఆహ్వానాలు పంపించాలని ఆదేశించారు. గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ఖర్చు చేసిన నిధులు తదితర వివరాలను గ్రామ సభల సందర్భంగా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు ?500 బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ?500 సిలిండర్ వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను కరదీపికల రూపంలో తయారు చేసి సభకు వచ్చే ప్రతి ఒక్కరికి అందజేయాలని, అలాగే అర్జీలు స్వీకరించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని, గ్రామ సభలకు ప్రజలు అధికంగా హాజరయ్యేలా రెండు రోజుల ముందుగానే ప్రచారం నిర్వహించాలని సూచించారు. సభకు వచ్చే ప్రజలకు టెంట్లు, షామియానాలు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, మినిట్ టు మినిట్ కార్యక్రమ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు ఏర్పాట్లపై ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు సమావేశాలు నిర్వహించి కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.

## జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 30: అధ్యక్షతన మినీ సమావేశ మందిరంలో సోమవారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆద్వర్యం లో పిసిఆర్ చట్టం, టీవీ టీవీ 1955, ఎస్సీ/ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం, 1989 అమలును సమీక్షించేందుకు జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించబడింది.ఈ సమావేశంలో జిల్లాలో ఎస్సీ/ఎస్టీ వర్గాలపై జరుగుతున్న అఘాయిత్యాల నివారణ, కేసుల విచారణ ప్రగతి, బాధితులకు అందిస్తున్న సహాయం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా 26.03.2026 నాటికి ఎస్సీ/ఎస్టీ బాధితులకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల స్థితి సమీక్షించి, 17.03.2026 నాటికి ఎస్సీ/ఎస్టీలపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించిన కొన్ని కేసులు ఇంకా విచారణలో పెండింగ్ లో ఉన్నట్లు గుర్తించారు.పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఎస్సీ/ఎస్టీలపై జరిగిన అఘాయిత్యాల కేసుల విచారణ వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రత్యేక కోర్టులో పీసీఆర్ ఎస్సీ/ఎస్టీ చట్టాల కింద నమోదైన కేసుల స్థితిని సమీక్షించారు. జిల్లాలో ఎస్సీ/ఎస్టీ వర్గాల భద్రత , సంక్షేమం కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశం లో బి. చైతన్య రెడ్డి ఐపీఎస్., అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి, వి విక్టర్ అడిషనల్ కలెక్టర్(రెవిన్యూ), డి. ఎస్పీ బాన్సువాడ, యెల్లారెడ్డి ,.పి. వెంకటేష్ , జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి దేవీఎంసీ ఆఫీసియల్ అండ్ నాన్ –ఆఫీసియల్స్ మెంబెర్స్ 5 తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులందరికీ ఉపశమన చర్యలు చేపట్టాలి




తెలంగాణ కెరటం, మార్చి 30,మందమర్రి టౌన్ కార్మికులకు కాలానుగుణంగా ఇచ్చే గరం కోట్లు,వాన కోట్లు ఆలస్యంగా ఇచ్చినట్లు కాకుండా ఎండలు ముదురుతున్నందున ముందస్తుగా బొగ్గు గనులలో కార్మిక కాలనీలలో వేసవి ఉపశమన చర్యలు చేపట్టాలని సింగరేణి కాలరీన్ ఎంప్లాయిన్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ నాయకులు సాంబారు.వెంకటస్వామి, అల్లి.రాజేందర్,యాజమాన్యానికి ఆదివారం సూచించారు.ఓపెన్ కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను ఇచ్చిన విధంగానే భూగర్భ గనుల్లో ఎండలో పనిచేసే కార్మికులకు, సి ఎచ్ పి లలో, వర్క్ షాప్, సివిల్ డిపార్ట్మెంట్లలో అవుట్డోర్ కు వెళ్తున్న కార్మికులతో పాటు ఎండకు పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ కూడా వివక్ష చూపకుండా మజ్జిగ ప్యాకెట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని, సి ఎచ్ పి లో, గనులకు వచ్చే రోడ్డు వెంబడి దుమ్ము నివారణ చర్యల కింద స్ప్రింకర్ తో వాటర్ స్ప్రేయింగ్ చేయించాలని, కార్మిక కాలనీలకు ఎక్కువసేపు నీటిని సరఫరా చేయాలని అన్నారు. గెలిచిన గుర్తింపు సంఘాల నాయకులు సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీలలో తూతూ మంత్రంగా కాకుండా కాలానుగుణంగా ఇచ్చేవాటిపై దృష్టి పెట్టి యాజమాన్యంచే సమయానికి ఒప్పించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. చివరకు గనులపై డిసిగ్నేషన్తో సంబంధం లేకుండా జనరల్ షిఫ్టులో కొనసాగుతూ రిపేరు వచ్చిన ఆర్వో ప్లాంట్ లను కూడా రిపేరు చేయించలేని స్థితిలో ఉన్నారని, నాణ్యమైన బిట్లు, డ్రిల్ రాడ్లు, గ్లౌజులు ఇప్పించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు జడల.ప్రవీణ్, చీకటి వంశీ, కుమారస్వామిలు ఉన్నారు.

## గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి.రాజ గౌడ్




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 30 : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 02,వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి.రాజ గౌడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన జూమ్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి.రాజ గౌడ్ మాట్లాడుతూ..గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారుల జాభితా చదివి వినిపించాలని ఆదేశించారు. ఈ జూమ్ సమావేశంలో ఎంపిడివోలు, ఎంపివోలు, మున్సిపల్ కమిషనర్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 30 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయన్ని మరియు కస్తూరిబా వసతి గృహాన్ని సోమవారం రోజు ఉదయం బాల్కొండ మండల విద్యాశాఖాధికారి బట్టు రాజేశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భోజన నాణ్యత, వంటగది పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, వసతులను పరిశీలించారు మెనూ ప్రకారము అల్పాహారము భోజనాన్ని అందించడం పై సంతృప్తిని వ్యక్తం చేశారు , మరియు పదవ తరగతి విద్యార్థులు జరగబోయే మిగతా పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సూచించారు.

## జనగణన--2027 తొలి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళికేరి





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 30: సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో జనగణన, ఇండ్ల గణన విధానాలు, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు సూపర్వైజర్ల నియామకంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనగణన కార్యక్రమంలో ఇండ్ల గణనను కచ్చితంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డిజిటల్ పద్ధతిలో గణన చేపట్టాలని సూచించారు. దేశంలో తొలిసారిగా జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతోందని పేర్కొన్నారు.మే 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, ఈ సమయంలో కుటుంబాల వివరాలను పూర్తిగా నమోదు చేయనున్నట్లు తెలిపారు. ముందస్తు సన్నాహక పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. యాప్ నిర్వహణలో సాంకేతిక సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే పరిష్కరించాలని సూచించారు.మండలాల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టి, ఎన్యుమరేటర్ బ్లాక్/ హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లను రూపొందించాలని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ఇప్పటికే సంబంధిత అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో జనగణన--2027 తొలి విడత ఇండ్ల గణనను అధికారులు, సిబ్బంది సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తామని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ముఖ్య ప్రణాళిక అధికారి రఘునందన్ రావు , సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 3-22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL KAMAREDDY DISTRICT 503144. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE,RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR& MANAGING DIRECTOR KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net